AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 96 | గురువారం 16, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

వార్త 2లో

# నౌకాదళం మరింత బలోపేతం

● అత్యాధునిక అస్త్రాల జోడింపు

● యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోదీ

భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు.



వార్త 2లో



## బిఆర్ఎస్ కాదు..
# బి..ఆర్ఎస్ఎస్

### గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

**బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ ప్రారంభోత్సవాన ంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు.**

ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్య్ర విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్య్ర సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పని చేస్తోందని అన్నారు.



## నగరంలో గన్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

వార్త 2లో



## కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

2

## కోతలు విధించొద్దు



వార్త 2లో

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మాసబ్‌ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉందని, విచారణకు ఈనెల 17న హాజరవుతానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు గతంలో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మాసబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌ను దర్యాప్తు అధికారిగా డీసీపీ నియమించారు.



## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

వార్త 2లో

## కేంద్ర మంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

వార్త 4లో





## మోహన్‌బాబు వర్సిటీ వద్ద మరోమారు ఉద్రిక్తత

వార్త 2లో



4

## సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

### దిగజారి మాట్లాడుతారని
# ఊహించలేదు

● ఎంపి ధర్మపురి వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల అభ్యంతరం

● బహిరంగ లేఖ రాసిన మంత్రి తుమ్మల

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై ఎంపి అర్వింద్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.



వార్త 2లో

## తెలంగాణ సెట్ తేదీలు

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో నిర్వహించనున్న వివిధ ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ జరగనుంది. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఈఏపీసెట్ (అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలు జరగనున్నాయి. మే 2 నుంచి 5 వరకు ఈఏపీసెట్ (ఇంజినీరింగ్) పరీక్షలను నిర్వహించ నున్నారు. మే 12న ఈసెట్, జూన్ 1న ఎడ్సెట్, జూన్ 6న లాసెట్, పీజీఎల్ సెట్, జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్, జూన్ 16 నుంచి 19 వరకు పీజీఈసెట్ పరీక్షలు జరగనున్నాయి.

# కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

## క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

## మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా–ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్‌ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఎ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరఫు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

# కోతలు విధించొద్దు : హరీశ్‌రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వర్చువల్‌గా నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని వీరంతా కూలీ పనికి వెళ్లే నిరుపేదలు అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్ట కరమన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలీ కాదు అని అంటున్నారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలీగా గుర్తింపు ఉంటుందనే నిబంధన కూడా సరైంది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్లని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది. ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద రూ.12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది రూ.1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. గుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇచ్చే రూ.12,000 నష్టపోతారు. కావున ఇలాంటి రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులుగా గుర్తించాలని ఆయన సూచించారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

## కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది.అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజీవ్రాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021–22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజీవ్రాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజీవ్రాల్‌ను ఇఅ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజీవ్రాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఅ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# నౌకాదళం మరింత బలోపేతం









## అత్యాధునిక అస్త్రాల జోడింపు

## యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోదీ

**ముంబయి, అక్షిత ప్రతినిధి :**

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ–సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# నగరంలో గన్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## ప్రధాన నిందితుడి కోసం గాలింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో తుపాకుల అమ్మకం కలకలం రేపాయి. గన్స్ విక్రయిస్తోన్న ముఠాను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాకు వెల్లడించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో గన్స్ విక్రయిస్తున్న ముఠాను ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనుమానస్పదంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకుని విచారించగా విషయం వెలుగు చూసిందని పేర్కొన్నారు. నిందితుల నుంచి రెండు తుపాకులతో పాటు ఒక తపంచ, 10 బు÷–లలెట్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. గన్స్ అమ్ముతోన్న ముఠాను బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్?కు చెందిన వారిగా గుర్తించామని చెప్పారు. ఈ ముఠాలోని కీలక సూత్రధారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. గన్స్ కోసం హైదరాబాద్?లో ఎవరైనా ఈ ముఠాని సంప్రదించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎవరికైనా గన్స్ విక్రయించారాఅని ఆరా తీస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంపత్ యాదవ్ పరారీలో ఉండగా అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో తుపాకుల అమ్మకం సంచలనంగా మారింది. ఈ ఘటనను సీరియస్?గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్స్ కోసం ముఠాకు ఆర్డర్ ఇచ్చింది ఎవరనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మోహన్‌బాబు వర్సిటీ వద్ద మరోమారు ఉద్రిక్తత

## లోపలికి వెళ్లేందుకు యత్నించిన మంచు మనోజ్

**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**

తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద బుధవారం సాయంత్రం మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. సినీనటుడు మంచు మనోజ్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. 'మా తాత, నాయనమ్మ సమాధులను చూసేందుకు ఎవరి అనుమతి కావాలి?' అంటూ మనోజ్ పోలీసులను ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్సిటీలోకి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. 'తాత, నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్లొద్దని కోర్టు ఆర్డర్‌లో లేదు. నేను చిన్నప్పటి నుంచి ఇక్కడికి వస్తున్నా. నన్ను ఎలా అడ్డుకుంటారు. గొడవ చేయాలనే ఉద్దేశం నాకు లేదు. అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. అనుమతిస్తే సమాధుల వద్దకు వెళ్లి దండం పెట్టుకుని వచ్చేస్తా' అని పోలీసు అధికారులను కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చెబుతామని పోలీసులు సమాధానమిచ్చారు. పోలీసులు అనుమతించకపోవడంతో మనోజ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గేట్లు తియ్యండి అంటూ బిగ్గరగా కేకలు వేశారు. కాలేజీ ముందు ఉన్న దుకాణదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అవ్వతాతల సమాధుల వద్దకు వెళ్లేందుకు వీలైతే జిల్లా ఎస్పీ దగ్గరకి వెళ్తానని మనోజ్ తెలిపారు. పోలీసులతో చర్చల అనంతరం ఎట్టకేలకు మనోజ్ దంపతులు బందోబస్తు మధ్య తన తాత, నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఈ క్రమంలో మనోజ్, విష్ణు బౌన్సర్ల మధ్య తోపులాట జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు పరిస్థితి అదుపుచేయడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడారు. 'నేను వస్తున్నానని తెలిసి దిల్లీ సహా వివిధ ప్రాంతాల నుంచి రౌడీలను రప్పించారు. రౌడీలు కర్రలు పట్టుకుని తిరుగుతున్నారు. బౌన్సర్లు ఉండొద్దని ఇప్పటికే కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. నాకు ప్రవేశం లేదని పోలీసులు నోటీసులు చూపించారు. కోర్టు నోటీసులు నాకు అందలేదు. పోలీసుల మాట మీద గౌరవంతో వెనక్కి వెళ్తున్నా. రౌడీలను చూసి నేను వెనక్కి వెళ్లట్లేదు' అని మనోజ్ తెలిపారు.

# దిగజారి మాట్లాడుతారని ఊహించలేదు

## ఎంపి ధర్మపురి వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల అభ్యంతరం

## బహిరంగ లేఖ రాసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై ఎంపి అర్వింద్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ.. కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు.ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం... ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు.

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

## ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ

## రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ

## వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కెసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమీక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# మన సంస్కృతి సంప్రదాయాలు భావి తరాలకు అందించాలి

## తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

మనసంస్కృతిసంప్రదాయాలు భావి తరాలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నేటి తరం పిల్లలు, యువత సెల్ ఫోన్ లకు అలవాటు పడి మన సంప్రదాయాలు, ఆటలు, సనాతనధర్మాన్నిమరచిపోతున్నారని ఆయన అన్నారు. సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి గాయత్రి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామాలలో సంక్రాంతి అనగానే గొబ్బెమ్మ లు, గంగిరెద్దులు, ఆటలు గుర్తుకు వస్తాయని అన్నారు. సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో సుందరమైన ప్రదేశంగా అభివృద్ధి చేసి, సూర్యాపేట లో ప్రజలు సాయంత్రంపూటకుటుంబంతో సంతోషంగా గడపడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని, ఎసి క్రూజ్ బోట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. వచ్చే సంవత్సరం దాదాపుగా వెయ్యి మంది మహిళలు పాల్గొనే విధంగా ముగ్గులపోటీలునిర్వహిస్తామని అన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి నార్లకుంట నర్మద, రెండవ బహుమతి పోలా పద్మ, మూడవ బహుమతి జూలూరి మమత, నాలుగవ బహుమతిఉమగెలుపొందారు. వారికి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో తయారు చేసిన నామం బ్రాండెడ్ చీరలు బహుమతి గా అందజేశారు. పోటీలలో పాల్గొన్న 225 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, శ్రీవిద్య కరుణాకర్, పటేల్ లావణ్య రమేష్ రెడ్డి, వెలుగు సంతోషి, వాసవి క్లబ్ జ్యోతి, ఫరూక్, నిమ్మల వెంకన్న, వల్దాసు దేవేందర్, ఉపేందర్, బైరబోయిన శ్రీనివాస్, నార్ల వాసు, నాగార్జున, చైతన్య క్లబ్, స్త్రీ శక్తి, ఆండాల్ గోష్ఠి సభ్యులు, కోట మైసమ్మ బజార్ మహిళలు , వార్డుకు చెందిన ఎస్ ఐ నాగమణి పాల్గొన్నారు.

# మీ కుటుంబానికి మీ అవసరం ఉంది. సెల్ ఫోన్ తో కాదు




సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐసాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం భాగంగా సూర్యాపేటలోని స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ స వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ. సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకుగురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాలపైకితెచ్చుకుంటున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు




రామన్నపేట అక్షిత ప్రతినిధి

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని రామన్నపేట ఎస్సై పీ.మల్లయ్య అన్నారు.రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో 4 సీసీ కెమెరాలు ట్రాక్టర్ యూనియన్ తరపున బహూకరించారు. అనంతరం ఎస్సై పి.మల్లయ్య మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు బహూకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు మోటే మల్లయ్య, ఉపాధ్యక్షుడు గండికోట ఐలయ్య,కన్వీనర్ సంతోష్ రెడ్డి,సభ్యులు సత్తయ్య, యాదయ్య,లింగస్వామి ,పరమేష్,కృష్ణ తదిరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వీరమల్ల లింగస్వామి కి ఘన సన్మానం

– సత్కరించిన గ్రామ ప్రజలు, యువకులు



రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమళ్ళ లింగస్వామి గౌడ్ కి యంఎస్సీ పిహెచ్డి అనాటమీలో " మోకాలి కీలు" దానిలో ఉన్నటువంటి వివిధ లిగమెంట్స్ మెనిస్కస్ లపై చేసినటువంటి పరిశోధనలకు గాను డా:డి.వై పాటిల్ విద్యాపీట్ యూనివర్శిటీ పూణే, మహారాష్ట్ర వారు గౌరవ డాక్టరేట్ ను అందచేశారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టి, సంక్రాంతి సందర్భంగా గ్రామానికి వచ్చిన లింగస్వామి గౌడ్ ను మంగళవారం నాడు గ్రామ ప్రజలు, యువకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య, వెంకటేష్, మధు, గోపాల్, జగన్, రమేష్, సైదులు వెంకటరమణ, శ్రీనివాస్, నాగభూషణం, రమేష్, కృష్ణ, ఐలయ్య, శ్రీశైలం, అచ్చాలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభినందనల వెల్లువ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి. ఎం.సి.పి.ఐ.యు పార్టీ మాజీ సభ్యులు కామ్రేడ్ దస్తగిరి కుమారుడు గతంలో ఎం.ఎ నగర్ నివాసం ఉండేవాళ్లు ప్రస్తుతం టిఎన్ నగర్ లో నివాసం ఉంటున్నారు దస్తగిరి కుమారుడు కృష్ణ కిషోర్ అండర్ 17 బాక్సింగ్ పోటీలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొని కాంస్య పథకం కైవసం చేసుకున్నారు కృష్ణ కిషోర్ ని ఏఐఎఫ్. డి డబ్ల్యు మహిళా సంఘం విద్యార్థి సంఘం యువజన సంఘం అభినందించటం జరిగింది. భవిష్యత్ లో ఈ బాక్సింగ్ పోటీలలో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# బీసీ కులాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం...



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

జై బీసీ జాతీయ అధ్యక్షులు మరియు చైర్మన్ కస్తూరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జై బిసి రాష్ట్ర కార్యాలయంటి ఎన్ జి ఓ కాలనీ విప్రో సర్కిల్ ఏరియాలో జరిగింది. ముఖ్య నాయకులైన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిసి ఐక్యవేదిక ఇన్చార్జి బీసీ సేవాదళ్ అధ్యక్షుడు ఒంగోరు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరి లింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బీసీ రాష్ట్ర ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కృష్ణ , శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, వనపర్తి యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మరియు పెద్దలు బిసి సంఘాల కార్యదర్శులు అభిమానులు సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా జైబీసీ అధ్యక్షులు కస్తూరి గోపాలకృష్ణ జై బి.సి సిద్ధాంతాలను రథయాత్ర గురించి విపులంగా చెప్పడం జరిగింది బీసీలు 54% ఉన్నందున జిహెచ్ఎంసి ఎలక్షన్లు 150 డివిజన్లకు అధ్యక్షులుగా నియమించి కార్పొరేటర్ల ఎన్నికల్లో పోటీ చేయించాలని నిర్ణయించామని తెలియజేశారు అదేవిధంగా ఫిబ్రవరి నెల పక్కా ప్రణాళిక ద్వారా హైదరాబాదు నుంచి రథయాత్ర ప్రారంభించాలని కార్యవర్గం నిర్ణయించిందని తెలియజేయడం జరిగింది. శేరిలింగంపల్లి నుండి రథయాత్ర ప్రారంభించి పది డివిజన్లకు అధ్యక్షులుగా నియమించి వారి సహకారంతో నియోజకవర్గ మొత్తం రథయాత్ర చేసి మొత్తంగా 150 డివిజన్లలో బీసీ రథయాత్ర పాదయాత్ర చేద్దామని అందుకు మీరు అందరు సహకరించాలని బీసీ సంఘాలను కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పాదయాత్ర రథయాత్ర ద్వారా అన్ని జిల్లాల్లో కమిటీలు వేద్దాం మొదటగా హైదరాబాద్ నుండి ప్రారంభించి అన్ని జిల్లాలకు వెళ్దామని అందుకుగాను మీరందరూ సహకరించాలని కోరడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తమ సందేశంలో బీసీ రథయాత్రకు అదే విధంగా తెలంగాణ లో మొదటగా హైదరాబాద్ 150 డివిజన్లో రథయాత్ర పాదయాత్రలో పాల్గొని మీకు సహకరిస్తానని గోపాలకృష్ణ కి హామీ ఇవ్వడం జరిగింది. రామచందర్ యాదవ్ సంఘాలను ఉద్దేశించి శేరిలింగంపల్లి నుండి పది డివిజన్లను కమిటీలు వేస్తూ వీలైనంత త్వరలో హైదరాబాదులోని కనీసం 100 డివిజన్లకు కమిటీలు వేసి బీసీల ఐకమత్యం కొరకు అందర్నీ ఏకం చేయడమే తన లక్ష్యమని అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దామని అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ ను కలుపుకొని రాజ్యాధికార దిశగా పోరాటం చేద్దామని లక్ష్యంతో గోపాలకృష్ణ కి తప్పక సహకరిస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు స్థాయి నుండి హైదరాబాద్ కార్పొరేషన్ వరకు కూడా బీసీలు పోటీ చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. రథయాత్ర పాదయాత్ర ద్వారా మొదటగా పాత పది జిల్లాలు కమిటీలు వేసి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బీసీలను ఏకం చేస్తూ ఐకమత్యం సాధించి మన ఓట్లు మనమే వేసుకునే విధంగా పనిచేద్దామని సంఘాలకు తెలియజేశారు బీసీ సేవాదళ్ అధ్యక్షుడుఒంగోరు శ్రీనివాస్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు మనమందరం శ్రమకు ఓర్చి రథయాత్ర పాదయాత్రద్వారా మొదలుపెట్టి బీసీల అందరినీ ఏకం చేసి ఐకమత్యంతో అధికారం సాధిద్దామని అన్ని సంఘాలఅధ్యక్షులు కార్యదర్శులు నాయకులు ఏకమై ఐకమత్యంతో పక్కా ప్రణాళిక ద్వారా పనిచేద్దామని అధికారమే మన లక్ష్యం కాబట్టి తప్పక సాధిద్దాం అని నాయకులకు పిలుపునిచ్చారు. రథయాత్ర పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది బీసీలను ఏకం చేయాలని మన ఉద్దేశం. ముఖ్యంగా బీసీలకు త్యాగశీలనతో సేవా చేయటానికి సేవాదళ్లను ఏర్పాటుచేసి బలోపేతం చేద్దాం బీసీ త్యాగదనులను ఆహ్వానించి మనలో కలుపుకొని వారి సేవలను వినియోగించుకొని తప్పక అధికారం సాధిస్తామని గంటాపదంగా నమ్మకంతో తెలపడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సంభాషిస్తూ మనమందరము సమానం ఎన్ని కుల సంఘాలు ఉన్న బీసీ సంఘాలుఏకం కావాలని ఏకమై ఐకమత్యం తో అధికారం సాధించటానికి బీసీ రథయాత్ర బీసీ నాయకుల పాదయాత్ర ఉపకరిస్తుందని అధికారమే అంతిమ లక్ష్యంగా పని చేద్దామని అన్ని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా మన ఐకమత్యమే మనకు బలం ఓటు మన ఆయుధం మన బీసీ ఓట్లు 54 శాతం మన ఓట్లు మనమే వేసుకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం అధికారంలోకి వస్తుందని అందుకు మనం కృషి చేయాల్సిన అవసరం ఉందని సంఘాలకు తెలుపడం జరిగింది ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ముద్ర వేసి గ్రామ వార్డు స్థాయి నుండి జిహెచ్ఎంసి కార్పొరేటర్ చైర్మన్ వరకు కూడా బీసీలు పోటీ చేసి ఐకమత్యంతో గెలవాలని కోరడం జరిగింది. అడుక్కుంటే అధికారం ఎవ్వరు మనకు ఇవ్వరు మనము గెలవాలి ఈ అగ్రవర్ణాల నుండి అధికారం మనం లాక్కోవాలి అదే మనం ముందున్న ఏకైక లక్ష్యం అధికారంతో పేదలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు ఉన్న సమస్యలన్నీ తీరుతాయి అని ధనస్వామ్యంలో ఈ అగ్రవర్ణాల రాజ్యంలో వాళ్ల అధికారంతో మనకు ఎన్నిటికి న్యాయం జరగదు బీసీ లందరూ ఏకం కావాలి ఐకమత్యంతో అధికారం సాధించాలని పిలుపునిచ్చారు . బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్ యాదవ్ అడ్వకేట్ తన సందేశంలో బీసీలు ఏకం కావాలని ఐకమత్యంతో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బిసి లందరూ తమ ఓట్లు తామే వేసుకొని అధికారం సాధించాలని కోరడం జరిగింది మన సత్తా ఏమిటో లోకల్ బాడీ ఎలక్షన్స్ సర్పంచ్ మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని తెలియ చేశారు. బీసీలు తప్పక పోటీ చేయాలని పిలుపునిచ్చారు రథయాత్ర నాయకుల పాదయాత్ర మనకు తప్పక న్యాయం చేస్తుందని అధికారం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బి కృష్ణ నర్సింగ్ ముదిరాజ్ మధు యాదవ్ మిగతా పెద్దలు కూడా సమావేశాన్ని ఉద్దేశించి పూర్తిగా మద్దతు తెలుపుతూ బీసీల ఐకమత్యం ఏకం కావటమే లక్ష్యం. రథయాత్ర ద్వారా పాదయాత్ర ద్వారా బీసీల ఐకమత్యం పెంపొందించి ఏకమై రాజ్యాధికారం కోసం పోరాటం ఉద్యమం చేసి ఎన్నికల్లో గెలుద్దామని గోపాలకృష్ణ కి హామీ ఇవ్వడం జరిగింది. బీసీ నాయకులు సంఘాలను ఒకరికి ఒకరు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మంచి వాతావరణంలో సమావేశం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు..

## అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పొద్దు

## స్థానిక ఎమ్మెల్యే వీరేశమును కలిసిన అఖిలపక్ష నాయకులు



రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండల కేంద్రంలో ఆదాని గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెడుతున్న అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రామన్నపేట అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును నివాస గృహంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని, అభివృద్ధిని దెబ్బతీసే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న ప్రజలకు నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పడకుండా నా వంతు బాధ్యతగా నేను నిర్వహిస్తానని అన్నారు. గత నాలుగు నెలలుగా రాజకీయాలకతీతంగా ముక్తకంఠంగా ప్రజలు ఆదాని సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తున్నారని వారి మనోభావాలకు అనుగుణంగా మద్దతుగా నిలుస్తానని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకువెళ్తానని ఐక్యంగా పరిశ్రమను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకులు ఎండి ఫజిల్ బేగ్, బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండి నాజర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బొడ్డు సురేందర్, ఎర్ర శేఖర్, ఆముద లక్ష్మణ్, గోదాసు శివనారాయణ, కూనూరు కృష్ణ, గొరిగే సోములు, రాపోలు ప్రభాకర్, బోయపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి చిల్లా దర్గా ఉత్సవాలు ప్రారంభం



రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలోని మౌలాలి చిల్లా దర్గా ఉత్సవాలు ఈనెల 17 తారీకు శుక్రవారం నుండి 19వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు దర్గా ముజావర్ జానీ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 శుక్రవారం గంధం ఊరేగింపు 18న ఉర్సు ఉత్సవాలు 19న. దీపారాధనతొ మూడు రోజులపాటు ఉర్సు ఉత్సవాల నిర్వహణ జరుగుతుందని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# శబరిమలయలో అయ్యప్ప మాలదారుడు గుండెపోటుతో మృతి

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ నుండి ఇరుముడితో శబరిమలై బయలుదేరిన త్రిపురారం గ్రామానికి చెందిన గరిడేపల్లి వీరయ్య అలియాస్ వీరబాబు40 సం స్వామివారి సన్నిధానంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది మృతుని కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నంశబరిమలై అయ్యప్ప స్వామి వద్ద ఇరుముడి ఇచ్చేందుకు వెళుతూ మార్గమధ్యంలోమృతిచెందారని తెలిపారు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని శబరిమలైలో ఇరుముడి తో కొండ ఎక్కే క్రమంలో మంగళవారం మధ్యాహ్నం ఊపిరి ఆడక కుప్పకూలడంతో హుటాహుటిన పక్కనే ఉన్న స్వాములు స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లుగా సమాచారం ప్రకారం బంధువులు తెలిపారు వీరయ్య అలియాస్ వీరబాబు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహం కోసం భార్యా సీత, పిల్లలు అలేఖ్య, అజయ్ ఎదురుచూస్తూ ఏడుస్తున్న తీరు పలువురుని గ్రామ ప్రజలను కంట తడి పెట్టించింది




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# జిడిపి-జాతీయత

'ఉదారవాదులు' ఎప్పుడూ 'జాతీయతను వ్యతిరేకిస్తూ ఉంటారు. జాతీయత అనేది ఏకరూప భావన అని, తక్కిన దేశాల పట్ల ఎప్పుడూ శత్రుపూరిత ధోరణితో ఉంటుందని, వారితో సర్దుబాటు చేసుకోడానికి సంసిద్ధత వ్యక్తం చేయదని, వాటితో ఎప్పుడూ తగువులు పడే వైఖరినే అనుసరిస్తుందని ఉదారవాదులు భావిస్తారు. ఐతే ఈ దృక్పథం పూర్తిగా తప్పు. యూరప్ ఖండంలో 17వ శతాబ్దంలో కుదుర్చుకున్న వెస్ట్ ఫాలియన్ శాంతి ఒప్పందాల అనంతర కాలంలో తలెత్తిన జాతీయతావాదం వేరు. మూడవ ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తలెత్తిన జాతీయతా వాదం వేరు. యూరోపియన్ జాతీయతా వాదం నుండి నేరుగా పుట్టినది హిట్లర్ వాదం.



దానికి పూర్తి విరుద్ధమైనదిగా ఉండే జాతీయతా వాదానికి ఉదాహరణ హెూచిమిన్ జాతీయతా వాదం. 17వ శతాబ్దపు యూరోపియన్ జాతీయతా వాదానికి, 20వ శతాబ్దంలో మూడవ ప్రపంచ దేశాలలో తలెత్తిన జాతీయతావాదానికి కనీసం మూడు విషయాల్లో తేడా ఉంది. మొదటిది: యూరోపియన్ జాతీయతా వాదం ఆ దేశంలో ఒక అంతర్గత 'శత్రువు' మీద ఎక్కుపెడుతుంది. ఉత్తర యూరప్‌లో కేథలిక్కులను, దక్షిణ యూరప్‌లో ప్రొటెస్టెంట్లను, అన్ని దేశాల్లోనూ యూదులను శత్రువులుగా పరిగణించారు. దానికి పూర్తి భిన్నంగా మూడవ ప్రపంచ దేశాలలోని జాతీయతావాదం తమ తమ దేశ ప్రజలందరినీ ఐక్యపరిచే వైఖరితో ఉంటుంది. సామ్రాజ్యవాద శక్తుల బలం చాలా ఎక్కువ. అటువంటి శత్రువును ఎదుర్కోవాలంటే ఈ విధమైన వైఖరి తీసుకోవడం తప్పనిసరి. రెండవది: యూరోపియన్ జాతీయతావాదం దేశాన్ని ప్రజలకన్నా గొప్పగా పరిగణిస్తుంది. ఆ దేశం కోసం ప్రజలందరూ త్యాగాలు చేయవలసిందే. అదే మూడవ ప్రపంచపు జాతీయతావాదం ఏళ్ళ తరబడి సామ్రాజ్య వాదుల అణచివేతలో నలిగిపోతున్న ప్రజలం దరికీ సేవ చేయడం కోసమే దేశం అన్న వైఖరితో ఉంటుంది. మూడవది: యూరోపియన్ జాతీయతావాదం మొదటి నుంచీ సామ్రాజ్యవాద స్వభావంతో ఉంది. వెస్ట్ ఫాలియన్ శాంతి ఒప్పందం జరిగిన కొద్ది మాసాలకే ఆలివర్ క్రాంవెల్ ఐర్లండ్‌ను ఆక్రమించాడు. యూరోపియన్ దేశాలు అన్నీ తర్వాత కాలంలో అనుసరించిన ఇదే వైఖరికి శ్రీకారం చుట్టాడు. జాతీయతా భావాన్ని ప్రేరేపించి ఆ ప్రాతిపదికన తక్కిన దేశాలను ఆక్రమించుకోవడం ఇక్కడ కనిపిస్తుంది. అదే మూడవ ప్రపంచ దేశాల జాతీయతావాదాన్ని చూస్తే అది కూడా ఒకానొక భౌగోళిక పరిధిలోనే వ్యవహరించినప్పటికీ, తక్కిన మూడవ ప్రపంచ దేశాలతో సౌహార్ద్ర సంబంధాలను పెంపొందించు కోడానికి ప్రయత్నించింది. ఆ దేశాలన్నీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని ఎదిరించే పోరాటంలో నిమగ్నమై వుండడమే ఇందుకు కారణం. ఇక అమూర్తమైన ఆదర్శ భావనగా 'జాతి' (లేదా దేశం) అనే దానిని ముందుకు తెచ్చి దానికి దైవత్వాన్ని ఆపాదించి అది ప్రజలకన్నా గొప్పదని చిత్రించడం యూరోపియన్ జాతీయతా వాదపు లక్షణం. దానిని మూడవ ప్రపంచ దేశాల జాతీయతా భావం పూర్తిగా భిన్నం. ఇక్కడ జాతీయత అనేది అమూర్తమైనదేమీ కాదు. అది ప్రజల కోసం రూపొందిన భావం ( దీనినే మార్క్స్ గనుక వర్ణించదలచినట్టైతే అది ప్రజల పక్షాన నిలిచే భావం అని చెప్పి వుండేవాడు). జాతీయత ప్రధాన లక్ష్యం ఇక్కడ ప్రజల జీవితాలను మెరుగుపరచడమే. వలస పాలన నుండి విముక్తి పొందిన దేశాలు వాటి నిర్వహణలో ఎన్ని లోపాలు తలెత్తినప్పటికీ, సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం కలిగిన జాతీయతా భావం పట్ల తమ నిబద్ధతను కొనసాగించాయి. ఉదాహరణకు, భారత రాజ్యాంగపు మౌలిక లక్షణాలన్నీ ఆ ప్రాతిపదిక మీదనే రూపొందాయి. రాజ్యాంగ పీఠిక దానికి అద్దం పట్టింది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం వంటివి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అంతర్భాగంగా ఉండి ఆ భావనలన్నీ రాజ్యాంగంలో చోటు చేసుకున్నాయి. అదే విధంగా ప్రైవేటు రంగాన్ని లైసెన్సింగ్ విధానం ద్వారా ప్రభుత్వం అదుపులో ఉంచే ఒక మిశ్రమ ఆర్థిక విధానానికి, సమానత్వం సాధించాలనే లక్ష్యానికి కట్టుబడి పని చేయడం అందులో భాగమే. ఇవేవీ సోషలిస్టు వ్యవస్థ స్థాపన వైపు దేశాన్ని నడిపించేవి కావు. కాని సోషలిజం అనే నినాదాన్ని స్వీకరించడం నుంచి వచ్చినవి. అంటే భారతదేశం ఆనాడు అనుసరించిన "ప్రభుత్వ నియంత్రణతో నడిచే ఆర్థిక వ్యవస్థ" అనేది సోషలిజాన్ని నిర్మిస్తాం అనే ప్రకటిత లక్ష్యం నుండి రూపొందినటువంటిది. ఇది సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావంతో కూడిన జాతీయతతో ముడిపడి వుంది. అయితే నయా ఉదారవాద వ్యవస్థను ప్రవేశపెట్టడంతో మన దేశంలో మార్పు వచ్చింది. ప్రభుత్వం అంటే జాతీయతాభావం చెప్పినదానికి ఇది భిన్నం. "జాతి" ప్రయోజనాల కోసమే నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టినట్టు చెప్పి సమర్థించుకున్నారు. ఆ విధానాలను అమలు చేసినప్పుడే మన దేశ జిడిపి వేగంగా వృద్ధి చెందుతుందని, దాని ప్రయోజనాలు పైనుంచి కింద ఉండే సామాన్యుల వరకూ క్రమంగా ప్రసరిస్తాయని (ట్రికిల్ డౌన్) అంతేగాక భారత దేశాన్ని ఒక ప్రధాన అగ్ర రాజ్యంగా చేస్తాయని చెప్పారు. నయా ఉదారవాద విధానాలు ఆర్థిక అసమానతలను పెంచుతాయనే వాస్తవాన్ని నయా ఉదారవాద సమర్థకులు ఏనాడూ నిరాకరించలేదు. తమ విధానాలు ఆర్థిక అసమానతలను తగ్గించినట్టు వారు ఎక్కడా చెప్పుకోలేదు. జాతీయోద్యమం ఆశించిన లక్ష్యాలను సాధించడానికి నయా ఉదారవాద విధానాలు మరింత మెరుగ్గా తోడ్పడతాయని వారు చెప్పలేదు. దానికి బదులు ఈ విధానాలు భారత దేశాన్ని ఒక అగ్రరాజ్యంగా మారుస్తాయని వారు చెప్పారు. అంటే ఒక సామ్రాజ్యవాద వ్యతిరేక దేశంగా, ప్రజల మధ్య సమానత్వం సాధించే దిశగా వ్యవహరించే బదులు, ఆ సామ్రాజ్యవాద దేశాలతో పోటీపడి ఒక అగ్ర రాజ్యంగా తయారవ్వాలనే అవగాహనను ముందుకు తెచ్చారు. ఈ అవగాహనలో అంతర్లీనంగా "జాతీయత" అంటే ప్రజల పక్షాన నిలిచేది అనే భావన లేకుండా పోయింది. ప్రజల జీవితాలను అన్ని విధాలా మెరుగుపరచడం కోసం పాటుపడేది అన్న లక్ష్యమే లేకుండా పోయింది. దానికి బదులు ఒక అస్పష్టమైన, అమూర్తమైన, ప్రజలకు అతీతమైన జాతీయత అనే భావన చోటు చేసుకుంది. అటువంటి జాతీయత కోసం ప్రజలందరూ త్యాగాలు చేయాల్సిందేనన్న భావన ముందుకొచ్చింది. అంటే "ప్రజలకోసం దేశం" అనే భావన స్థానంలో "దేశం కోసం ప్రజలు" అనే భావన వచ్చింది. యూరప్ ఖండంలో జాతీయత అంటే ఉండిన భావనను ఇది గుర్తు చేస్తోంది. ఐతే ఇది అచ్చంగా యూరోపియన్ భావన వంటిదే అని అనుకోలేం. ఈ నయా ఉదారవాద వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానంతరం నెలకొల్పిన "ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఆర్థిక వ్యవస్థ"కు ఉన్న లక్ష్యాలను మరింత మెరుగుగా, వేగంగా సాధించడం కోసం ఏర్పడినది కాదు. ఇది ప్రభుత్వం అనేది ఎవరివైపు ఉండాలి అన్న కీలకమైన విషయాన్నే మార్చివేసింది. ఒక విధంగా చెప్పాలంటే "సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయత" అన్న భావన స్థానంలో "జిడిపి-జాతీయత" అన్నది వచ్చింది. ఆ విధంగా దేశం, జాతీయత వంటి భావనల అర్థమే మారిపోయింది. ఈ "జిడిపి జాతీయత" అనేది యూరోపియన్ జాతీయత మాదిరిగా ఇతర దేశాలమీద పెత్తనం చేయాలనే సామ్రాజ్యవాద స్వభావం కలిగినటువంటిది కాదు.

# కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

## సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.





# సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

## ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది. సౌదీలోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్ ప్రతినిధులు రంజీత్, ముజ్జమ్మిల్, సుచరిత, ఆనందరాజు, పోకూరి ఆనంద్, శివారెడ్డి, సత్తిబాబులతో పాటు తెలుగు కళా క్షేత్రం అధ్యక్షులు రేవల్ అంథోని, విజయ చౌదరి, తెలుగు అసోసియెషన్ ఆఫ్ సౌదీ అరేబియా (తాసా) అధ్యక్షుడు స్వర్ణ తిరుపతి స్వామి, ఉర్దూ టోస్ట్ మాస్టార్స్ ప్రతినిధులు మోబీన్, వాసీఫ్ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రవాసీ ప్రముఖలు సుల్తాన్ మజ్హారోద్దీన్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. 20 నిమిషాల పాటు ప్రసంగించి మంత్రి వెళ్ళిపోతారని నిర్వహకులు ప్రకటించినా తెలుగు వారి అప్యాయతతో రెండు గంటల పాటు కిషన్ రెడ్డి అందరితో కలిసి మెలిసి గడిపారు. తొలిసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక కేంద్ర మంత్రి సౌదీకు వచ్చి ఆత్మీయంగా గడపడం అనందం కల్గించిందని అనేక మంది తెలుగు ప్రవాసీయులు ఈ సందర్భంగా పెర్కోన్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ ఎంబసీ సౌజన్యంతో రియాధ్ లోని హైదరాబాద్ నగరానికి చెందిన వ్యాపారవేత్త మోహమ్మద్ నయీమోద్దీన్ నిర్వహించారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## స్మృతి, ప్రతీక సెంచరీల మోత

## ఐర్లాండ్‌తో మూడో మ్యాచ్‌లో చెలరేగిన బ్యాటర్లు

**అక్షిత ప్రతినిధి :**

భారత మహిళల జట్టు వన్డే హిస్టరీలో రికార్డు స్థాయి స్కోర్ నమోదు చేసింది. ఐర్లాండ్?తో జరుగుతున్న మూడో మ్యాచ్?లో టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (154 పరుగులుబీ 129 బంతుల్లోబీ 20%ఇ4, 1ఇ%6), స్మృతి మంధాన (135 పరుగులుబీ 80 బంతుల్లోబీ 12%ఇ4, 7ఇ%6) సెంచరీల మోత మోగించారు. రిచా ఘోష్ (59 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ, ఫ్రెయా, జార్జియానా తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక వన్డే చరిత్రలో భారత్? మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్ కాగా, ఓవరాల్?గా ఈ రికార్డు న్యూజిలాండ్ పేరిట ఉంది. 2018లో డబ్లిన్ వేదికగా ఐర్లాండ్?పై కివీస్ మహిళల జట్టు 491-4 స్కోర్ నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో ఇదే అత్యధిక స్కోర్.టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా మొదటి ఓవర్ నుంచే బాదడం ప్రారంభించింది. ఓపెనర్లు స్మృతి, ప్రతీక బౌలరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. వీళ్ల దూకుడుకు 12 ఓవర్లలోనే జట్టు స్కోర్ 100 దాటింది. స్మృతి- ప్రతీక జోడీ జోరుకు ఐర్లాండ్ బౌలింగ్ తేలిపోయింది. ఈ క్రమంలోనే స్మృతి 70 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసింది. భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన మహిళా క్రికెటర్?గానూ రికార్డు సాధించింది. సెంచరీ తర్వాత దూకుడుగా ఆడిన స్మృతి క్యాచౌట్?గా పెలియన్ చేరింది. దీంతో 233 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. ఈ జోడీ జోడీ కేవలం 26.4 ఓవర్లలోనే 233 పరుగులు జోడించడం విశేషం. ఆ తర్వాక కూడా జోరు పెంచింది. ఈ క్రమంలోనే కెరీర్?లో తొలి వన్డే సెంచరీ అందుకుంది. సెంచరీ తర్వాత మరింత దూకుడుగా ఆడుతూ 27 బంతుల్లోనే మరో 50 పరుగులు చేసింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన రిచా సైతం రఫ్ఫాడించడం వల్ల టీమ్ఇండియా తొలిసారి 400 పరుగుల మార్క్ క్రాస్ చేసింది.

# గౌతమ్ గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య విభేదాలు తీవ్రతరం

## జట్టు ప్రదర్శనపై బీసీసీఐ సమీక్ష

**అక్షిత ప్రతినిధి :**

భారత క్రికెట్ జట్టులో ప్రస్తుతం విభేదాలు నడుస్తున్నాయి. టీమిండియా మాజీ ఆటగాడు, ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ టీమ్ కల్చర్ విషయంలో సీనియర్ ఆటగాళ్లతో ఒకే పేజీలో లేరని సమాచారం. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు ప్రదర్శనపై బీసీసీఐ ఇప్పటికే సమీక్ష నిర్వహించింది. అయితే, గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య జట్టు కల్చర్, పద్ధతుల విషయంలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, కొంతమంది స్టార్ ఆటగాళ్లు హోటళ్ల ఎంపిక, ప్రాక్టీస్ సమయాల విషయంలో ప్రత్యేక డిమాండ్లు చేయడం కోచ్‌కు ఇష్టం లేని విషయం. అటువైపు సీనియర్ ఆటగాళ్లు కోచ్ నుంచి సరైన కమ్యూనికేషన్ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగా, జాతీయ సెలక్షన్ కమిటీ



గంభీర్‌కు సెలక్షన్ పై అధిక హస్తం ఉండకూడదని అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గంభీర్ ధోరణి ప్రముఖ ఆస్ట్రేలియన్ కోచ్ గ్రెగ్ ఛాపెల్‌ను గుర్తు చేస్తోందని మాజీ సెలెక్టర్ ఒకరు వ్యాఖ్యానించారు. గ్రెగ్ ఛాపెల్ భారత జట్టుకు కోచ్‌గా ఉన్నప్పుడు తాను తీసుకున్న కొన్ని నిర్ణయాలు పెద్ద వివాదాలకే దారితీశాయి. మరోవైపు, "గంభీర్ ఒక రవిశాస్త్రిలా మీడియా ఫ్రెండ్లీగా ఉంటే బాగుంటుంది. లేదంటే రాహుల్ ద్రావిడ్, గ్యారీ కిర్స్టెన్ లేదా జాన్ రైట్‌లా కూల్‌గా, దూరంగా ఉండి ఆటగాళ్లకు వేదిక ఇవ్వాలి. కానీ 'చాపెల్ విధానం' భారత్‌లో పనిచేయదు" అని ఆ సెలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వివాదంలో మరింత చర్చకు దారితీసిన విషయం గంభీర్ వ్యక్తిగత సహాయకుడు. అతను ఆస్ట్రేలియాలో జట్టును ప్రతిచోటా అనుసరించాడని సమాచారం. "ఆ వ్యక్తి సెలెక్టర్ల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కారులో ఎందుకు కూర్చున్నాడు? వారికి ప్రైవేటుగా చర్చలు జరపడానికి వీలులేకుండా చేశాడు. అతనికి అడిలైడ్‌లో బీసీసీఐ హాస్పిటాలిటీ బాక్స్‌లో స్థానం ఎలా దక్కింది?" అని బీసీసీఐ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, టీమ్ సభ్యులకు ప్రత్యేకంగా కేటాయించిన ఫైవ్ స్టార్ హోటల్ ప్రాంతంలో అతను బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేశాడు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో, ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ పరిస్థితి అసహజంగా ఉందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో సంజూకు నో ఛాన్స్!

**అక్షిత ప్రతినిధి :**

ఈ ఏడాదికిగానూ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ టీమ్ఇండియా తుది జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం జనవరి 12 కల్లా ప్రకటించాల్సింది. కానీ, టీమ్ఇండియా కోరిక మేరకు ఈ వారంతం వరకు టైమ్? ఇచ్చింది. అప్పుడు టీమ్‌ను వెల్లడించినప్పటికీ ఫిబ్రవరి 13 వరకు ఏదైనా మార్పులు ఉంటే చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అయితే జనవరి 19న బీసీసీఐ సెలక్టర్లందరూ స్క్వాడ్‌ను వెల్లడిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి సంజు శాంసన్‌పైనా పడింది. చివరిసారిగా వన్డేలో (సౌతాఫ్రికాపై) సెంచరీ సాధించి మంచి ఊపుమీద ఉన్నాడు ఈ స్టార్ క్రికెటర్?. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తనను ఫస్ట్? ప్రిఫరెన్స్?గా భావించట్లేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. అసలు తనను కనీసం స్క్వాడ్‌లోనైనా తీసుకునే అవకాశం రాకపోవచ్చనేది వారి మాట. ఇదిలా ఉండగా, రెగ్యులర్ వికెట్ కీపర్‌గా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ జట్టులో ఉండటం ఖాయమే అని అనిపిస్తోంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు రెస్ట్? ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీ కల్లా రెడీగా ఉండేలా చూస్తారని తెలుస్తోంది. గత వన్డే ప్రపంచ కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. కానీ, ఈసారి మాత్రం తనను స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే తీసుకొనే అవకాశం ఉంది. అందుకే పంత్‌కు బ్యాకప్‌గా ఎవరిని ఎంచుకుంటారనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆ పొజిషన్ కోసం ముగ్గురు రెడీగా ఉన్నారు. వారిలో సంజు శాంసన్‌తో పాటు ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో ఇషాన్ కిషన్ అదరగొట్టేయడంతో బీసీసీఐ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. మరోవైపు సంజు కూడా ఏమాత్రం తక్కువగా ఆడలేదు. అంతర్జాతీయ మ్యాచుల్లోనూ భారీగా పరుగులు సాధించి సిద్ధమని చెప్పకనే చెప్పాడు. అయితే, మేనేజ్‌మెంట్ మాత్రం సంజును కేవలం టీ20 ప్లేయర్‌గానూ చూస్తోందనే వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గతేడాది పొట్టి ఫార్మాట్‌లో మూడు సెంచరీలు బాదేశాడు. ధ్రువ్ జురెల్ ఇప్పటివరకు వన్డే అరంగేట్రం చేయలేదు. ఐసీసీ టోర్నీకి అతడిని ఎంపిక చేసే అవకాశాలు దాదాపు లేనట్లే. ఇక ఈ ముగ్గురిలో ఇషాన్‌నే పంత్‌కు బ్యాకప్‌గా తీసుకుంటారని క్రీడా పండితుల విశ్లేషణ.



# 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యం

**- ఐసీఆర్ఐఈఆర్ -**

**ఆమ్వే నివేదిక విడుదల**

**- పసుపు ఉత్పత్తి స్థిరీకరణకు, రైతుల సాధికారతకు చర్యలు అవసరం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో కీలకమైన పసుపు కేంద్రాలలో ఒకటైన నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లాంఛనంగా ప్రారంభించారు. కొత్త బోర్డు 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్), ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పసుపు రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిస్తూ.. ప్రపంచ పసుపు మార్కెట్‌లో భారతదేశ స్థానాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించారు.

'మేకింగ్ ఇండియా ది గ్లోబల్ హబ్ ఫర్ టర్మరిక్' పేరుతో సంయుక్త నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికలో ముఖ్యాంశాలు.. పసుపు గ్లోబల్ మార్కెట్‌లో 2020లో యూఎస్డీ 58.2 మిలియన్ల విలువ కలిగిన ఈ మార్కెట్ 2028 నాటికి 16.1 శాతం సీఏజీఆర్ పెరగనుంది. భారతదేశంలో పసుపు ఉత్పత్తి 2023-24లో 297,460 హెక్టార్లలో పసుపు సాగు చేసి 1,041,730 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉంది. పసుపు ఉత్పత్తిని స్థిరంగా ఉంచడం, రైతులకు శక్తివంతమైన సాధనాలు అందించడం కోసం నిర్ణీత చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది. రైతుల సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కార మార్గాలను ఈ నివేదిక సూచించింది. మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్ రైతులకు మెరుగైన ధరలు అందించే అవకాశం కలిగించినప్పటికీ, ఇది ఖరీదైనది. సబ్సిడీ అందుబాటులో లేదు. అందువల్ల, నివేదిక మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై సబ్సిడీ ఇవ్వాలని, నియంత్రణ సంస్థలను సరళతరం చేయాలని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు పరస్పర గుర్తింపు ఒప్పందాలను సంతకం చేయాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అధిక కర్కుమిన్ (5 శాతానికి పైగా) కలిగిన పసుపు డిమాండ్‌లో భారతదేశం కేవలం 10 శాతం మాత్రమే సరఫరా చేస్తుంది. అధిక కర్కుమిన్ కలిగిన వర్గాలను అభివృద్ధి చేయడానికి ఆర్%డ%డీ అవసరమని నివేదిక సూచించింది. ఈ వర్గాలను గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో మార్కెట్ చేయడం ద్వారా భారత ఎగుమతులను పెంపొందించవచ్చు. భారతదేశానికి 6 జీఐ ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఇంకా అధిక కర్కుమిన్ (5 శాతం పైగా) ఉత్పత్తులకు జీఐ పొందే అవకాశముందని నివేదిక పేర్కొంది. వాణిజ్య ఒప్పందాల్లో జీఐ చర్చలు కీలకమని, దీనిపై దృష్టి పెట్టాలని సూచించింది. భారతదేశం 30కి పైగా పసుపు రకాలున్నప్పటికీ జీఐ ఉత్పత్తుల సంఖ్యను పెంచడం ద్వారా ప్రపంచ మార్కెట్లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయవచ్చు. ఈ నివేదికను డాక్టర్ అర్పిత ముఖర్జీ, డాక్టర్ సౌవిక్ దత్తా, ఎం ఇషానా ముఖర్జీ, ఎం కేతాకి గైక్వాడ్, ఎం తృష్ణాలి ఖన్నా, ఎం నందిని సేన్ తయారు చేశారు. ఈ సందర్భంగా ఐసీఆర్ఐఈఆర్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ 2020 నాటికి భారత పసుపు ఎగుమతులు ఒక బిలియన్ డాలర్లకు చేరతాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంచనా వేసిందన్నారు. ఈ లక్ష్యానికి మద్దతుగా ప్రభుత్వం జాతీయ పసుపు మండలిను ఏర్పాటు చేసిందన్నారు. భారతదేశం గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతుల్లో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి మా నివేదిక లక్ష్యాలకు అనుగుణంగా సిఫారసులు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్పిత ముఖర్జీ మాట్లాడుతూ ఈ నివేదిక లక్ష్యం.. పసుపు, పసుపు ఉత్పత్తుల అభివృద్ధి, పెరుగుదలపై దృష్టి సారిస్తుందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమ్వే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజనీష్ చోప్రా మాట్లాడుతూ ఈ నివేదిక రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, కంపెనీలు, పాలసీ మేకర్స్ అభిప్రాయాలను ఆవిష్కరించిందన్నారు. పసుపు పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలను విశ్లేషించిందని తెలిపారు. ఆహార భద్రతను పోషక భద్రతతో అనుసంధానం చేయడం, పసుపును న్యూట్రాస్యూటికల్‌గా వినియోగంలో వైవిధ్యాన్ని పెంచడం ద్వారా భారత ఎగుమతులను పెంచడంలో ఈ నివేదిక ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. నివేదిక విడుదల అనంతరం 'పసుపు విలువ జోడించిన ఉత్పత్తులలో భారతదేశ ఆధిక్యతను భద్రపరచడం' అనే అంశంపై ఆసక్తికరమైన ప్యానల్ చర్చ జరిగింది. ఈ చర్చకు రామకృష్ణన్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రైమస్ పార్ట్‌నర్స్‌లో సస్టైనబిలిటీ, వ్యవసాయ ప్రాక్టీస్ హెడ్, మోడరేటర్‌గా వ్యవహరించారు. డాక్టర్ ప్రభాత్ కుమార్, హార్టికల్చర్ కమిషనర్ (ఎన్బీఎం%డ% సీఈవో సీడీబీ, ఈడీ (ఎన్బీబీ)), వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం, డాక్టర్ జయంత్ దాస్‌గుప్తా, భారతదేశ డబ్ల్యూటీఓ మాజీ రాయబారి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ చర్చలో పలు రంగాల నిపుణులు పాల్గొన్నారు.. దేవజిత్ ఖౌండ్, ప్రిన్సిపల్ ఎకనామిక్ అడ్వైజర్, వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం. డాక్టర్ సీమా పురి, పూర్వ ప్రొఫెసర్, హోం ఎకనామిక్స్ ఇనిస్టిట్యూట్, ఢిల్లీ విశ్వవిద్యాలయం. డాక్టర్ సౌవిక్ దత్తా, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంద్రప్రస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఢిల్లీ. విరాట్ బహ్రీ, జాయింట్ డైరెక్టర్, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ట్రేడ్ రిసెర్చ్, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీపీసీఐ). భారత ప్రభుత్వంలోని నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్ ముఖ్యోపన్యాసాలతో కార్యక్రమం ప్రారంభమైంది.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## రూపాయి.. మహాప్రభో

**ఒక్కరోజే 66 పైసలు క్షీణత.. గత రెండేండ్లలో తొలిసారి**

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ**

**డాలర్‌తో పోల్చితే 86.70కు మారకపు విలువ**

**ముంబై,**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ దారుణంగా క్షీణించింది. సోమవారం ఒక్కరోజే ఏకంగా 66 పైసలు దిగజారింది. దాదాపు గత రెండేండ్లలో ఈ స్థాయిలో ఎప్పుడూ పడిపోకపోవడం గమనార్హం. 2023 ఫిబ్రవరి 6న 68 పైసలు పతనమైంది. మళ్లీ ఇప్పుడే అంతటి నష్టం వాటిల్లింది. ఈ క్రమంలోనే మునుపెన్నడూ లేనివిధంగా ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్ వద్ద రూపీ వాల్యూ 86.70 స్థాయికి చేరి ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. నిజానికి గతకొద్ది రోజులుగా డాలర్ ఎదుట ఏమాత్రం నిలదొక్కుకోలేకపోతున్న భారతీయ కరెన్సీ.. రోజుకింత క్షీణిస్తూ ఆల్‌టైమ్ కనిష్ఠాల్లోనే కదలాడుతున్నది. కాగా, అమెరికా మార్కెట్‌లో అంచనాల్ని మించి ఉద్యోగ వృద్ధి నమోదవడం.. డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్‌ను తెచ్చిపెట్టిందని ఫారెక్స్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలావుంటే రూపాయి విలువ పతనం.. ఎగుమతిదారులకు పరిమిత శ్రేణిలోనే ప్రయోజనాలను తెచ్చిపెడుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. దేశీయ ఎగుమతుల కంటే దిగుమతులే ఎక్కువగా ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం నెలకొనడం ఇందుకు కారణాలుగా వారు పేర్కొంటున్నారు. మరోవైపు రూపాయి నష్టం.. దేశ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనని, ద్రవ్యోల్బణం విజృంభణకు దారితీయవచ్చని కూడా వారు హెచ్చరిస్తున్నారు. రూపీ నష్టాలకు బ్రేక్ పడకపోతే సంక్షోభం ముప్పు ఖాయమన్న ఆందోళనల్నీ వెలిబుచ్చుతున్నారు. మరోవైపు రూపాయి పతనం రాజకీయంగానూ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. అధికార బీజేపీ ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యంత స్థిరంగా ఉన్న కరెన్సీల్లో రూపాయి ఒకటని అంటుండగా, కాంగ్రెస్ మాత్రం మసిబూసి మారేడుకాయ చేస్తున్నారని ధ్వజమెత్తుతున్నది.

# సుప్రీంకోర్టు తీర్పు కేటీఆర్‌కు చెంపపెట్టు

## కుంభకోణం..లంబకోణం లేదంటూ వ్యాఖ్యలా

## మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెంపపెట్టని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకున్న కేటీఆర్.. కుంభకోణం లేదు లంబకోణం లేదని అన్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటే అక్రమ కేసులు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వ విప్ తేల్చి చెప్పారు. ఇందుకు కోర్టులూ ప్రభుత్వానికి సహకరించడం సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా ఇళ్ల తలుపులు విరగొట్టి మరీ అరెస్టులు చేయడం లేదని ఆయన విమర్శించారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని కేటీఆర్ చెప్తున్నారని, ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును కేటీఆర్ ఆశ్రయించారని, అందుకు న్యాయస్థానం నిరాకరించిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దీనిపై ఆయన ఉన్నత న్యాయస్థానానికి వెళ్లినా సుప్రీంకోర్టు తన తీర్పుతో కేటీఆర్‌కు చెంపదెబ్బ కొట్టినట్లయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. ఏసీబీ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో న్యాయం ఉందని అందుకే కోర్టులు కేటీఆర్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని శ్రీనివాస్ చెప్పారు. కేసుల్లో కేటీఆర్ ఇప్పటివరకూ చేసిన హంగామాకు, చేస్తున్న దానికి సైతం బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగా, ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకోలేమంటూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.

# తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

## సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్ నియామకం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

# తిరుమలలో నకిలీ 300 దర్శన టిక్కెట్ల విక్రయం

## నిఘా వేసి పట్టుకున్న టిటిడి విజిలెన్స్ విభాగం

**తిరుమల అక్షిత ప్రతినిధి :**

రూ.300 నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లతో భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. అనుమానం వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణలో మరో ఐదుగురు నిందితులను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక శాఖ సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు శశి, జగదీశ్ ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని.. ట్యాక్సీ డ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తేల్చారు. హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది భక్తుల నుంచి రూ.19వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను తితిదే విజిలెన్స్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

# లోకేశ్‌తో మంచు మనోజ్ భేటీ

**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**

ఏపీ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. బుధవారం నారావారిప్లలెకు చేరుకున్న మనోజ్.. మంత్రి లోకేష్‌తో సమావేశం అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు వీరి సమావేశం సాగింది. అయితే వీరి ఇద్దరి భేటీలో ఆస్తి వివాదం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తిరుపతిలో మోహన్‌బాబుకు చెందిన కళాశాల వద్ద నిన్న వందలాదిగా ఫ్లెక్సీలను మంచు మనోజ్ ఏర్పాటు చేశారు. అయితే ఈరోజు ఉదయానికల్లా వాటిని కొందరు బౌన్సర్లు తొలగించేశారు. మీడియాకు సమాచారం ఇచ్చి మరీ మంచు మనోజ్ కళాశాలకు వచ్చారు. కానీ మనోజ్ కళాశాలకు రాకుండా ఇప్పటికే కోర్టు నుంచి మోహన్ బాబు కుటుంబం ఇంజక్షన్ తీసుకుంది. దీంతో కాలేజ్‌కు వద్దకు వచ్చిన మనోజ్‌ను పోలీసులు అడ్డుకుని.. ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న విషయాన్ని తెలియజేశారు. కాలేజ్‌కు సంబంధించి నాలుగు గేట్ల వద్దకు మనోజ్ చేరుకుని అక్కడి పోలీసులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. మనోజ్‌తో పాటు భార్య మౌనిక కూడా కాలేజ్‌కు వచ్చారు. ఆ వ్యవహారాన్ని మొత్తం వీడియో తీశారు మనోజ్ ప్రైవేట్ సెక్యూరిటీ. అనంతరం మోహన్ బాబు కళాశాల దగ్గర్లోనే నారావారిపల్లి ఉండటంతో.. కళాశాల వద్ద నుంచి నారావారిప్లలెకు వచ్చి 45 నిమిషాలు లోకేష్‌తో గడిపారు మనోజ్ దంపతులు. కళాశాల వద్ద చంద్రబాబుతో మోహన్ బాబు తీసుకున్న ఫోటోలు, నారా లోకేష్‌తో విష్ణు తీసుకున్న ఫోటోలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# అక్రమార్కులకు అరదండాలు తప్పవు

## ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు

## రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది

## చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు











**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**

రెడ్‌బుక్ మేరకు అక్రమార్కులపై చర్యలు తప్పవని పండుగ వేళ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది త్వరలోనే జైలుకు వెళ్తారని నారా లోకేష్ సంచలన కామెంటగ్స్ చేశారు. ఇందులో ఎలాంటి డౌట్ లేదని ఉద్ఘాటించారు మంత్రి. రెడ్ బుక్‌ను మర్చిపోలేదని, తన పని చేసుకుపోతోందని వ్యాఖ్యానించారు. బుధవారం నాడు చంద్రగిరి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్.. త్వరలోనే బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మిస్తా మన్నారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తామన్నారు. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని లోకేష్ చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిప్లలెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి లోకేష్.. ఇలా తన చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. టర్మ్ లిమిట్స్ ఉండాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను 3వసారి కొనసాగుతున్నానని లోకేష్ గుర్తు చేశారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలని.. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుందన్నారు. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చామని లోకేష్ తెలిపారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుం టామన్నారు. 994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి అని.. ఈ సారి మాత్రం భారీ మెజారిటీతో గెలిచామని పార్టీ శ్రేణులను అభినందించారు మంత్రి లోకేష్. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. భారీ మెజారిటీతో గెలిచాం కదా అని తప్పులు చేయొద్దని పార్టీ కేడర్‌కు లోకేష్ హితవు చెప్పారు. 'మనమంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.'యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పు చేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్టాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం. ఎఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.' అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ చెప్పారు.

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

## ఇందిరాభవన్‌లో వైఎస్ పాదయాత్ర ఫోటోలు

## ఎంతగానో ఆకట్టుకున్నాయని షర్మిల పోస్ట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. ఈ వేడుకలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఏపీకి చెందిన పలువురు నేతలు సైతం హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి సుమారు 400 మంది ఆహ్వానితులు వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, ఆరు అంతస్తులో ఆధునిక సౌకర్యాలతో ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని నిర్మించారు.

# కెటిఆర్ క్వాష్ పిటిషన్‌పై తప్పుడు ప్రచారం

## కాంగ్రెస్ నేతల తీరుపై బిఆర్ఎస్ ఆగ్రహం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై జరిగిన విచారణపై కాంగ్రెస్ నేతలు, కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌పై ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సుప్రీం సూచన మేరకు వెంటనే కేటీఆర్ లీగల్ టీమ్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకుంది. అక్రమ కేసులను న్యాయబద్ధంగానే ఎదుర్కొంటామని కేటీఆర్ చెప్పారు. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్వాష్ పిటిషన్ వేసే నాటికి ఎఫ్ఐఆర్ దశలోనే ఫార్ములా ఈ కార్ కేసు ఉంది. సుప్రీంలో విచారణకు ముందే ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించారు. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విషయాలను న్యాయస్థానం దృష్టికి కేటీఆర్ లీగల్ టీమ్ తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు సూచన మేరకు కేటీఆర్ లాయర్లు పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. కేటీఆర్‌కు ఎదురుదెబ్బ అంటూ దిక్కుమాలిన వ్యాఖ్యానాలు చేస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసులో తమ అప్పీల్‌ను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెనక్కి తీసుకున్నారు. సోనియా, రాహుల్‌కు కూడా ఎదురుదెబ్బ తగిలినట్టేనా..? చరిత్రను కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు అని కేటీఆర్ అడ్వకేట్ మోహిత్ రావు స్పష్టం చేశారు. మా లీగల్ ఒపీనియర్ ప్రకారం కేసు విత్ డ్రా చేసుకున్నాం. ఈ కేసుకు సంబంధించి ఏ కోర్టులోనైనా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నవి ప్రొసీజర్‌లోని ఇరెగ్యులారిటీకి సంబంధించిన అంశాలు. ఫార్ములా ఈ కార్ కేసు విషయమైన సుప్రీంకోర్టులో కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లే ధర్మాసనం విచారణ జరిపింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై ఆర్యమా సుందరం, సిద్దార్థ దవేలు వాదనలు వినిపించారు. ఈ కేసులో సెక్షన్ 13.1ఏ సీపీ యాక్ట్ వర్తించదని వాదనలు వినిపించాం అని మోహిత్ రావు పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు : న్యాయవాది సోమ భరత్

÷-రపంచం మొత్తంలో 9 నగరాల్లోనే ఫార్ములా ఈ రేసు జరుగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును రప్పించి.. కేటీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హైదరాబాద్ ప్రతిష్ట పెంచేందుకే ఫార్ములా ఈ రేసు నిర్వహించారు. రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై బూటకపు కేసు పెట్టారు. కేటీఆర్ ఎప్పుడూ విచారణను వ్యతిరేకించలేదు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని కేటీఆర్ ఎప్పుడూ చెబుతుంటారు. ఫార్ములా కేసులో క్రిమినల్ ఆధారాలు లేవని కోర్టు నమ్మింది. క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు. అబద్దాలు, అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. సోనియా, రాహుల్‌లో నేషనల్ హెరాల్డ్ కేసు అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్న సందర్భం ఉంది. సుప్రీంకోర్టు చెప్పినందుకే కేటీఆర్ క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఓ ఇంటి 'పెద్ద' కథ..

..వైభవ్, సునీల్ లీడ్ రోల్స్‌లో ఓ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్ రూపొందు తోంది. ఇళంగో రామ్ దర్శకుడు. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, బవేజ స్టూడియోస్ సమర్పణలో ఎస్ కార్తికేయన్, హర్మాన్ బవేజ, పి. హిరణ్య నిర్మిస్తున్నారు. శశి నాగ్ సహ నిర్మాత. ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ని డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'పెద్ద' అనే ఆసక్తికర టైటిల్ పెట్టారు. 'ఫన్ ఫ్యామిలీ ఫ్యూనరల్' అనే ట్యాగ్‌తో ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మరణించిన కుటుంబ పెద్ద చుట్టూ గుమిగూడిన కుటుంబం, వారి డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ చిత్రంలో రెడిన్ కింగ్స్లీ, దీపా శంకర్, బాల శరవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం:ఇళంగో రామ్, మ్యూజిక్: అరుణ్ రాజ్, డీవోపీ: సత్య తిలకం, ఎడిటర్: సూర్య కుమారగురు.



# క్లీవేజ్ షోతో కుర్రాళ్లను క్లీన్‌బోల్డ్ చేస్తున్న మేఘా శుక్లా

# పాన్ ఇండియా స్థాయిలో

..ఓ తెలుగు అమ్మాయికి సినిమాల్లో అవకాశాలు రావడం అంటే.. ఓ పెద్ద అద్భుతం జరిగినట్టే. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు అమ్మాయిలను మేకర్స్ పట్టించుకోకపోవడం బాధాకరం. అయితే అవకాశం ఇస్తే పరభాషా హీరోయిన్లకి దీటుగా సత్తా చాటుతామని నిరూపించిన తెలుగు హీరోయిన్లలో వైష్ణవి చైతన్య ఒకరు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. 'లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ' వంటి తదితర షార్ట్ ఫిల్మ్స్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఆ గుర్తింపుని మరింత రెట్టింపు చేసేలా సాయిరాజేష్ దర్శకత్వంలో వచ్చిన 'బేబీ' చిత్రం వైష్ణవి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఏమాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను సాధించి చిత్ర పరిశ్రమను సర్‌ప్రైజ్ చేసింది. 'బేబీ' విజయంలో వైష్ణవిదే కీలకపాత్ర. అందుకే ఆమెకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డు దక్కింది. దీంతో వైష్ణవికి అవకాశాలు క్యూకట్టాయి.



# యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

సందీప్ కిషన్ నటిస్తున్న తన 30వ సినిమా 'మజాకా'. త్రినాథరావు నక్కిన దర్శకుడు. ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. రీతూ వర్మ హీరోయిన్. ఆదివారం ఈచిత్ర టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, 'ఇది నా 30వ సినిమా. దీన్ని ఒక బాధ్యతగా భావిస్తున్నాను. నా గత సినిమాలు 'భైరవకోన, రాయన్' మంచి రిజల్ట్స్ ఇచ్చాయి. ప్రేక్షకులు నా నుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. హాస్య మూవీస్ అంటే నా హోం బ్యానర్. రాజేష్‌కి, అనిల్‌కి ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా ఇది' అని తెలిపారు. 'ఇది నాకు చాలా ఇష్టమైన కథ. సినిమా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.





# భారీ వసూళ్లు రావడం ఖాయం

'అన్ని వర్గాల నుంచి, అన్ని ప్రాంతాల నుంచి మా 'డాకు మహారాజ్' సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. సినిమా పట్ల బాలకృష్ణ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. సాధారణ ప్రేక్షకులు కూడా సినిమాని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. పండగ సీజన్ కూడా కావడంతో ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెప్పారు.బాలకృష్ణ, బాబీ కొల్లి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'డాకు మహారాజ్'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. ఈ చిత్రానికి మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సినిమాకి వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చిత్ర బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.

# హెల్మెట్ లేకుండా పెట్రోల్ పోసేందుకు నిరాకరణ

### పోల్ ఎక్కి కరెంట్ కట్ చేసిన విద్యుత్ లైన్‌మెన్

### ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలోని ఓ ప్రెట్రోల్ బంక్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని ఓ పెట్రోల్ బంక్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయొద్దనే (జెనీ ఊ।పె।బి, జెనీ ఖ।బిసనీ) నియమాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విభాగంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి పెట్రోల్ కోసం బంక్‌కు వచ్చాడు. అతడు హెల్మెట్ ధరించకపోవడంతో ఇంధనం నింపడానికి అక్కడి సిబ్బంది అంగీకరించలేదు. దాంతో అతడు సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. హెల్మెట్ లేకపోతే ఎవరికీ ఇంధనం ఇవ్వకూడదని జిల్లా మేజిస్ట్రేట్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెప్పినా పట్టించుకోలేదు. ఆగ్రహంతో ఊగిపోతూ ఫ్యూయల్ పంప్‌నకు కరెంట్ సరఫరా అయ్యే స్తంభంపైకి ఎక్కి.. విద్యుత్ సరఫరాను ఆపేసి వెళ్లిపోయాడు. అతడి చర్యలకు ఆశ్చర్యపోయిన సిబ్బంది విద్యుత్ అధికారులను ఆశ్రయించడంతో దాదాపు 20 నిమిషాల తర్వాత వారు కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. అనంతరం బంక్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైన్‌మెన్ విద్యుత్ స్తంభం ఎక్కి సరఫరాను నిలిపివేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అవడంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఫ్యూయల్ పోయొద్దని పెట్రోల్ బంక్ యజమానులను ఆదేశించింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హోర్డింగ్‌లను ఏర్పాటుచేయాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పెట్రోల్ బంక్‌లలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు.

# పాఠశాల ఆవరణలో కోడి పందాలు



**కాకినాడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ విద్యాలయాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లా తుని రూరల్ ప్రాంతమైన వెలమ కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉంది. సంక్రాంతికి ముందు జూదం వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదంతో పోలీసులు క్రీడా పోటీలు నిర్వహించారు. అదే ఆవరణంలో మళ్లీ కోడిపందాలు నిర్వహించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారము అంతా తుని రూరల్ పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో జరుగుతున్నప్పటికీ పోలీసులు అటువైపు కన్నీరు చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మంగళవారం ఉప్పరగూడెంలో కోడిపందాల్లో ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు కొట్లాటకు దారి తీయడంతో పోలీసుల లాఠీ చార్జి చేసి వారిని చెదరగొట్టారు. ఆ గ్రామంలో రాత్రంతా పోలీస్ ఫిట్టింగ్ ఏర్పాటు చేశారు. తుని పట్టణంలో పలు ప్రాంతాల్లోనూ పలు గ్రామాల్లోనూ కోడిపందాలు నిర్వహించారు.

# చెరువులోకి దూసుకెళ్లిన కారు

### ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి... వీడియో వైరల్

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

చెరువులోకి కారు వేగంగా దూసుకెళ్లిన ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడిన సంఘటన రంగారెడ్డి జిల్లా కేశంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..షాద్‌నగర్‌కి చెందిన మల్లేశ్వర్ రావు అనే వ్యక్తి తన పౌల్ట్రీ ఫారం నుంచి కారులో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టి చెరువులోకి దూసుకెళ్లింది. గమనించిన స్థానికులు మల్లేశ్వర్ రావును సురక్షితంగా బయటకు తీసారు. చెరువులో ఎక్కువ నీళ్లు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయండి

### ఆదిలాబాద్ జిల్లాలో మహిళల ఆందోళన

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి.. ముందు మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న రూ.2500 ఇవ్వాలంటూ మహిళలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ పండుగనూ సంతోషంగా జరుపుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటూ ముగ్గులు వేసి నిరసన తెలిపారు. రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణలక్ష్మి, తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, రైతు కులీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే అన్ని పండుగలను సంతోషంగా జరుపుకునేవాళ్లమని చెప్పారు. మళ్లీ కేసీఆరే రావలని ముక్త కంఠంతో చెప్పారు.

# కాశీ వెళ్తున్న బస్సులో మంటలు

### నిర్మల్‌వాసి సజీవ దహనం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణవాసుల కాశీయాత్రలో విషాదం చోటుచేసుకున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి కాశీకి వెళ్తున్న ప్రైవేటు బస్సు ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ప్రమాదానికి గురైంది. షాట్ సర్క్యూట్ కారణంగా బస్సులో మంటలు చెలరేగడంతో ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యారు. మృతుడిని నిర్మల్ జిల్లా పల్సికి చెందిన శీలం దుర్వత్తిగా గుర్తించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని భైంసా నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీకి పర్యాటకులతో బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో యూపీలోని బృందావనం సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తం విస్తరించడంతో అది పూర్తిగా దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న వ్యక్తి సజీవ దహనమయ్యాడు. కాగా, ప్రమాద సమయంలో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తున్నది.

# ఇండియా కూటమిలో మొదలైన లుకలుకలు

### పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి ఒప్పందం

### తరవాత ఎవరిదారి వారిదే

### అన్న అఖిలేశ్

### అఖిలేశ్ వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్

### అదే తీరులో వ్యాఖ్యానించిన ఎన్సీపి నేత శరద్ పవార్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకున్నామని.. అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో పోటీకే 'ఇండియా' కూటమి ఏర్పడిందని.. అసెంబ్లీ, స్థానిక ఎన్నికల గురించి తాము ఎప్పుడూ చర్చించలేదని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే.. అరవింద్ కేజ్రీవాల్ కు కూటమి పార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి ఏర్పడినప్పుడు దేశ సమస్యలు, జాతీయ స్థాయి ఎన్నికల గురించి మాత్రమే చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు ప్రస్తావనకు రాలేదు' అని ముంబయిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. ముంబయి స్థానిక ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలా? లేదా విడివిడిగానే బరిలోకి దిగాలా? అనేది నిర్ణయించేందుకు 8-10 రోజుల్లో ఎంవీయే పార్టీలు సమావేశమవుతాయని చెప్పారు. కూటమిలో తమ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ఎన్సీపీ(ఎస్పీ) మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ చెప్పడాన్ని పవార్ తోసిపుచ్చారు. విపక్షాలన్నీ కలిసి కేజ్రీవాల్‌కు సాయం చేయాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలు చేశారని.. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంతో వాటికి తెర పడినట్లయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీన్ని శరద్ పవార్ కొట్టిపారేశారు. హోంమంత్రి పదవి మర్యాదను కొనసాగించాలని హితవు పలికారు. భుజ్ భూకంపం సమయంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. అప్పటి ప్రధాని వాజ్‌పేయీ తనను విపత్తు ప్రతిస్పందన నిర్వహణ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించారని గుర్తుచేశారు. ప్రస్తుత నేతల మధ్య సత్సంబంధాలు కొరవడ్డాయన్నారు. ఎన్డీయేకు మద్దతు ఇస్తారనే ఊహాగానాలపై స్పందిస్తూ. తమ పార్టీకి చెందిన ఒక్క ఎంపీ కూడా భాజపాతో వెళ్లేందుకు ఇష్టపడటం లేదన్నారు.

# కనుమ వేడుకల్లో పశువులకు పూజలు









## మటన్, చికెన్ ధరలకు రెక్కలు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజలు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసుకున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్, మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు ఫిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళ్లు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. కేజీ రూ. 900 చెబుతున్నా కొనుగోళ్లు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతున్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సందర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొరకడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతున్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనందంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. రోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఒక్క రోజే భారీగా ఆదాయం వస్తుందని మద్యం షాపుల యజమానులు చెబుతున్నారు.

# తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్‌పై నుంచి ఒకరి మృతి

**యాదాద్రి భువనగిరి,**

సంక్రాంతి పండగ పూట కొన్ని కుటుంబాల్లో విషాయాలు చోటుచేసుకుంటున్నాయి. గాలిపటాలు ఎగరవేయాలని యువకుల అత్యుత్సాహాలు ప్రమాదాలను కొనితెచ్చుస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పండుగపూట విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గాలిపటం ఎగురవేస్తూ నరేందర్ అనే వ్యక్తి బిల్డింగ్ పైనుంచి జారిపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నరేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఆడపడుచులకు ముగ్గుల పోటీలు



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 16 జనవరి 2025 | పేజీలు : 8


# గుర్తుండేలా అభివృద్ధి

మన ఊరు- మన ఎమ్మెల్యే


మన ప్రగతి..తెలంగాణకు దిక్సూచి

మహాశివరాత్రి నుంచి ఈశ్వర్ బంధం

పల్లెల్లో చిచ్చు తగదు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వార్త 4లో





## సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించాలి.

వార్త 8లో



## వివాహం సందర్భంగా ఖర్చులకు తన వంతు సాయం

వార్త 8లో



వార్త 8లో

## విధులకు గైర్హాజరు...

సస్పెండ్ చేసిన కలెక్టర్

గుర్రంపోడు వైద్య సిబ్బందిపై మండిపాటు

## సర్వే ప్రక్రియ పారదర్శకంగా

# పూర్తి చేయాలి

- -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- -లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- -అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి
- -4 కొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వార్త 2లో





## ప్రతిష్ఠాత్మకంగా లబ్ధిదారుల ఎంపిక

వార్త 3లో

# సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**-అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి**

**-4 క్రొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రొత్త రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి వ్యవసాయ యోగ్యం వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి ఈ నెల 1 లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్ మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి భూమిలేక గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్దిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు.క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు మునిసిపల్ కమీషనర్ లు జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు.సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూచ తప్పకుండా పాటించాలన్నారు.గ్రామ మండల నియోజకవర్గ జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా మండల గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య డిపిఓ ఆశాలత డిసిఎస్ఓ చందన్ కుమార్ డీఏఓ పుల్లయ్య పిడి హౌజింగ్ బి శ్రీనివాస్ అదనపు డిఆర్డీవో నూరొద్దీన్ డీఎల్పిఓ రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పతకాలు అయిన రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు పతకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారులకు రాయపర్తి మండల కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి ఆధ్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపిడిఓ జి.కిషన్ వీరభద్రం ఎంపీఓ.కుచన ప్రకాశ్ ల ఆధ్వర్యంలో పతకాల లబ్ధిదారుల ఎంపిక చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. జనవరి 16 నుండి 20 వరకు ఫీల్డ్ లెవల్ లొ వెరిఫికేషన్ జరుగనుంది. జనవరి 21 నుండి 25 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సభలు నిర్వహించి గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక వివరాలను తెలియపరచడం జరుగుతుందని



వారు అన్నారు. ఈ పథకాల ఎముక కోసం మండల వ్యాప్తంగా 8 టీంలు పనిచేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల జీపీ స్పెషల్ ఆఫీసర్ లు, శ్రీ ప్రియ, అనుషా వెటర్నరీ డా. శ్రుతి, డా.సుదారాణి, %ణ%.కుమార్ గౌడ్, ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శిలు , వ్యవసాయ విస్తరణ అధికారులు, పిల్డ్ అసిస్టెంట్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా పథకాల అమలు

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను నల్గొండ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను పక్కా ప్రణాళికతో గ్రామాలకు వెళ్లాలని అన్నారు .ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు .ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా ,జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేయాలని చెప్పారు. రైతు భరోసాకి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి ,తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు .ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని , వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని ,ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు ,రాళ్లు రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం



తీసుకోవాలని,అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10% నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని, అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

# ప్రతిష్టాత్మకంగా లబ్ధిదారుల ఎంపిక

## 4 పథకాల అమలుకు కసరత్తు

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు ఈ నెల 26 నుండి నిధులు విడుదల చేయుచున్నందున లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం రాత్రి స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన డివిజన్ స్థాయి అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 16నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ చేయాలన్నారు. ప్రజాపాలన గ్రామసభలు ఈ నెల 21నుండి 24వరకు నిర్వహించాలన్నారు. డేటా ఎంట్రీ ఈ నెల 20 నుండి 25 వరకు పూర్తి చేయాలాన్నారు రైతు భరోసా వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు ఎకరానికి రూ.12,000 సహాయం అందించాలి. వ్యవసాయ యోగ్యం కానీ భూములు ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్లు, రోడ్లు, పరిశ్రమలు, గోదాములకు, మైనింగ్లకు, వినియోగిస్తున్న భూములకు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములకు, రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములకు రైతు భరోసా ఉండదన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఆర్ఐ, ఎఇఓ లోకల్ టీంగా గుర్తించిన భూముల జాబితాను గ్రామసభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తరువాత ఆమోదించేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ పథకమునకు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా రూ.6000 చొప్పున సంవత్సరానికి రూ.12,000 సహాయం అందించబడుతుందన్నారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భూమిలేని వ్యవసాయ కుటుంబం జాబ్ కార్డు నమోదు చేసుకున్న కుటుంబానికి 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని దినాలు చేసి ఉండాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి ముసాయిదా జాబితాను ప్రదర్శించి చదివి వినిపించి తుది జాబితాను ఆమోదించాలన్నారు. కొత్త రేషన్ కార్డ్స్ మండల స్థాయిలో ఎస్ఇఇపి కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల ముసాయిదా జాబితాను క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలో గ్రామసభలో ప్రదర్శించి చదివి వినిపించి ఆమోదించాలన్నారు. అర్హత కలిగిన ఒకే వ్యక్తి ఒక కుటుంబంలో ఉండే విధంగా చూడాలన్నారు. ఆహార భద్రత కార్డులో మార్పులు చేర్పులు చేయాలన్నారు. ప్రభుత్వ మెమో ప్రకారం విధివిధానాలు వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిపిఎల్ నిర్మాణానికి ఇంటి స్థలం ఉండాలి, ఇల్లు లేని వారు గుడిసెలు, సెమీ పర్మనెంట్ ఇండ్లు, మట్టి గోడలు ఎసి షీట్స్, పెంకుటిల్లు అద్దె ఇండ్లలో నివసిస్తున్న అర్హులన్నారు. ఆర్సీసీ కప్పు లేనివి ఇటుక గోడలు లేనివి, యువ వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు వికలాంగులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బృందాల ద్వారా క్షేత్ర స్థాయి పరిశీలన, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ ఈ నెల 16నుండి 20 వరకు చేయాలన్నారు. ప్రజాపాలన గ్రామ సభలు ఈ నెల 21 నుండి 24 వరకు, డేటా ఎంట్రీ 21 నుండి 25 వరకు పూర్తి చేయాలన్నారు. 25న లబ్ధిదారుల జాబితా ఆమోదం చేస్తారని. 25 నాటికి పథకాల నిధులు మంజూరు ఆదేశాలు జారీ, అర్హులకు మాత్రమే పథకాలు అందజేయాలని తెలిపారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు, జవహర్, సురేష్, వరలక్ష్మి, ఎంపీడీఓలు ఏం. శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, మౌసిన్ తదితరులు పాల్గొన్నారు.

# 4 పథకాలకు 16 నుంచి 18 వరకు పరిశీలన

### మండల ప్రత్యేక అధికారి బి.దేవ్ సింగ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ 4 పథకాల అమలు కోసం 16 నుండి 18వరకు పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి బి దేవ్ సింగ్ కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బరోసా రేషన్ కార్డులకు సంబందించిన పరిశీలన నిమిత్తం రేపటి నుండి ఆయా రెవిన్యూ గ్రామాల వారీగా టీములను ఏర్పాటు చేస్తూ షెడ్యూల్ ను విడుదల చేయడం జరిగినది. ఇట్టి వెరిఫికేషన్ కి సంబందించి బుధవారం రెవిన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ అధికారులతో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో దేవ్ సింగ్



మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వివిద స్కీంలకు సంబందించిన నిబందనల ప్రకారం గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన టీం లు పరిశీలన చేసి పూర్తి స్థాయిలో అర్హుల జాబితాను తయారు చేయవలసినదిగా ఆదేశించారు. మండల తహశీల్దారు హరిబాబు మాట్లాడుతూ గ్రామాలలో టీంలు పర్యటించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఆయా పథకాలకు లబ్ధిచేకూరే విధంగా అర్హుల జాబితాను తయారు చేయాలని కోరారు. ఇట్టి విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యమ్ చేసిన అధికారులపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని తహశీల్దారు హెచ్చరించారు. ఆయా గ్రామాల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని అర్హులైన వారి జాబితాను తయారు చేయుటకు అధికారులకు తమ వంతు సహాయ సహకారాలు సంధించవలసినదిగా కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఏం. శేషగిరి శర్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**కమలాపూర్ ,జనవరి 15, అక్షిత ప్రతినిధి ,**

కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున స్థానిక బస్టాండ్ కుడలి వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఏం పని చేయాలో అర్థం కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాక్కులు చివాకులు వెస్తే యూత్ కాంగ్రెస్ ఊరుకోదని హుజరాబాద్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో హుజూరాబాద్ నియోజకవర్గం మోసం చేసి ఇదే కమలాపూర్ బస్టాండ్ చౌరస్తాలో ఎన్నికల సమయంలో నన్ను గెలిపిస్తే 1000 కోట్లు తీసుకొస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతున్నానని తీవ్ర మనస్థాపానికి గురై...... చలికాలం కుక్కలకు ఎర్రి లేసినట్టుగా హుజురాబాద్ ప్రతిష్టను యావత్ రాష్ట్రవ్యాప్తంగా దిగజార్చే విధంగా చేస్తున్నటువంటి ఈ ఎర్రి కుక్క కౌశిక్ రెడ్డి నీ హుజురాబాద్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నాయకులం ఎక్కడ తిరుగనివ్వమని హెచ్చరిస్తూ, తక్షణమే ఇలాంటి పిచ్చి మాటలు మానుకొని తాను ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బి ఆర్ఎస్ కార్యకర్తలు సైతం మా నాయకుడికి పిచ్చి లేసిందా అని అయోమయ పరిస్థితిలో ఉన్నారు కార్యకర్తలు అడిగిన పనులకు ఏం చెప్పాలో తెలియక ఇలాంటి పిచ్చికూతలు కోస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా




ప్రధాన కార్యదర్శి సజ్జు మహ్మద్. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్. అసెంబ్లీ కార్యదర్శ ఆడెపు శ్రీకాంత్. యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దూడ శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్. ప్రధాన కార్యదర్శి గలీబ్ నవీన్. పాక అనిల్. పుల్ల వెంకటేష్. కార్యదర్శులు మొగిలిచర్ల శ్రీనివాస్ . ఎండి ఆసిఫ్. మిల్కూరి అరవింద్. రాజేష్. మనోజ్ .పుల్ల శోభన్. తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.......

# ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కోవాల్సిందే

### కూనంనేని క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టి వేయాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలంటూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరాకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఏడాది చివరిలో జరిగాయి. సమయంలో ఫారం 26 ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు వెల్లడించలేదంటూ కొత్తగూడెంకు చెందిన నందూలాల్ అగర్వాల్ ఆరోపించారుర. ఆ క్రమంలో కూనంనేని ఎన్నికను సవాల్ చేస్తూ.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# గుర్తుండేలా అభివృద్ధి



## మన ఊరు- మన ఎమ్మెల్యే

## మన ప్రగతి..తెలంగాణకు దిక్సూచి

## మహాశివరాత్రి నుంచి ఈశ్వర్ బంధం

## పల్లెల్లో చిచ్చు తగదు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అభివృద్ధి పది కాలాలు గుర్తుండాలి. ప్రగతి ఫలాలు తెలంగాణకు దిక్సూచిగా నిలువాలి.మహాశివరాత్రి నుంచి ఈశ్వర్ బంధం తిరిగి ఆరంభం. మిర్యాలగూడ ప్రాంత అభివృద్ధి పది కాలాలు పదిలంగా ఉండేందుకు రాజకీయాల్లోకి వచ్చానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం ఆమనగల్లులో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మన ఊరు మన ఎమ్మెల్యే అనే వినూత్న కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అభివృద్ధిలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే దిక్సూచిగా మార్చేందుకు తనతో కలిసి రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులపై అందరూ సమిష్టిగా పార్టీలకతీతంగా సమావేశమై పనుల ప్రణాళిక తయారు చేయాలని ఆయన కోరారు. 13 నెలల నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పరిస్థితులను తాను అవగాహన చేసుకున్నానన్నరు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన సొంత నిధులు ఖర్చు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రకటించారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలకు ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేయాలని కోరారు. ఈశ్వరబంధం కార్యక్రమాన్ని మహాశివరాత్రి నుండి తిరిగి మొదలు పెడతానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి.స్కైలాబ్ నాయక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, పొది శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి నాగునాయక్, ఎంపిటిసిల సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, డిసిసి ప్రధాన కార్యదర్శి రావు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.





## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అన్నారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించి, మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు, దేవస్థానం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి ,స్థానిక నాయకులు, , కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పరుపాటి శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పరుపాటి సాగర్ రెడ్డి కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలు అన్నారం షరీఫ్ దర్గాలో జరగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జన్మదిన వేడుకల్లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు (ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి) సురేందర్ రాథోడ్ నాయక్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి,కోలా సంపత్, ఎల్లస్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గుల విజేతలకు బహుమతులు





**హుజూర్ నగర్, అక్షిత ప్రతినిధి:**

హుజూర్ నగర్ పట్టణం రెండో వార్డు మల్లన్న నగర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,రెండో వార్డ్ ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్,జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ దక్షిణ మధ్య రైల్వే నెంబర్ ఎరగని నాగన్న గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఎస్సై ముత్తయ్య హాజరై సంక్రాంతి పండుగ విశిష్టాన్ని ప్రజలకు తెలియజేసి ముగ్గుల పోటీల్లో విజేతలైన పదిమందికి పట్టు చీరలు,అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కోడి మల్లయ్య పేరుమీద బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య,వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంబయ,రెండో వార్డ్ యూత్ సభ్యులు కొత్తూరి కాంతి కుమార్,గొల్లగోపు గురుమూర్తి,పిల్లి రవి,కంప గోపి,జక్కుల జయరాం,కోడి మణికంఠ,విజయ్,ఉత్తమ్ సోషల్ మీడియా టీం తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ లో జొన్నల గడ్డ మెమోరియల్ నేస్తమ్స్ క్రికెట్ టోర్నమెంట్





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ లో జొన్నల గడ్డ మెమోరియల్ నేస్తమ్స్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు పిఎస్ఆర్ యూత్ జిల్లా అధ్యక్షులు దుంపల రవికుమార్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం అతిథులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ నేటి యువత పూర్తిగా చదువులకే పరిమితమవుతున్న సందర్భంలో ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించి వారిని శారీరకంగా మానసికంగా ఎంతో అభివృద్ధి చెందటానికి ఉపయోగ పడతాయన్నారు. ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించటం యువతకు శుభ సూచకమని వారు తెలియజేశారు. టోర్నమెంటు విజేతలకు మొదటి బహుమతి తోట రమేష్ 20,000 వేల రూపాయలు ద్వితీయ బహుమతి అబ్దుల్ రెహ్మాన్ 12,000 వేల రూపాయల బహుమతులను ప్రకటించి యువతను ఉత్సాహ పరుస్తున్న జొన్నలగడ్డ హరీష్ మెమోరియల్ నేస్తం క్రికెట్ టోర్నమెంట్ వారికి అభినందన తెలుస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఇంకా అనేక టోర్నమెంట్లను నిర్వహించాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఖాదర్ ఇలియాస్ ఫిరోజ్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# పెరికేడు మల్లికార్జునస్వామి జాతరలో పాల్గొన్న ప్రముఖులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెరికేడు గ్రామంలో కనుమ పండుగ రోజు నిర్వహించే మల్లికార్జున స్వామి జాతరలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డిలు వేరు వేరుగా పాల్గొని మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో పాల్గొన్న వీరికి గ్రామస్థులు అందరు భారీ ఎత్తున స్వాగతం పలికి డోలు చప్పుళ్ళ నృత్యాలతో గుడి వద్దకు తీసుకెళ్లి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ పుల్లూరు దామోదర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు మండల సోషల్ మీడియా బండి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు సుతారి యాదగిరి గడ్డం సుధాకర్ బండి కుమార్ అబ్బోజు సేనాపతి ఆకారపు వెంకపార్టీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులురాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నల తారశ్రీ రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ అంజాద్ పాషా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత మాసోత్సవాలు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ , సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ ఐనాపూర్ గ్రామంలో స్పోర్ట్స్ యువకులకు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి. అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడునిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్, ప్రమాదకరమని వాహనం నడిపేటప్పుడు వాహన%శీ%కు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, గ్రామ మహిళలు యువకులు, పాల్గొన్నారు.

# గ్రామసభ షెడ్యూల్ జారీ

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో జనవరి 16 నుండి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించదలచిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాలపై పంచాయతీరాజ్, రెవెన్యూ ,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ల వారి ద్వారా గ్రామపంచాయతీలలో ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు,అదేవిధంగా జనవరి21నుండి జనవరి24 వరకు ప్రతి గ్రామపంచాయతీలలో సంబంధిత అంశములపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు మేళ్లచేర్వు ఎంపీడీవో తెలిపారు.

# వాహనదారులకు రోడ్డు నిబంధన పై అవగాహన

చేర్యాల జనవరి 15 అక్షిత ప్రతినిధి: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం చేర్యాల మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సీఐ శ్రీను, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్, ఎస్ఐ నిరేష్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి వాహనదారులకు ఆటో డ్రైవర్లకు వ్యాపారస్తులకు ఏరియా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ , ఎంవిఐ లు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఎక్కువ శాతం మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# 4 పథకాలు పక్కాగా అమలు





## రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై క్షేత్ర స్థాయి పరిశీలన

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వంజనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు ఈ పథకాలపై గ్రామంలో, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, రెవెన్యూ అధికారుల బృందాలు గ్రామ, వార్డ్ స్థాయిలో వ్యవసాయ యోగ్యమైన భూమి గుర్తించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టదారులకు రైతు భరోసా అందుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుండి తొలగించ నున్నట్లు తెలిపారుఇళ్లు లేదా కాలనీ లుగా మారిన అన్ని రకాల భూములు,రియల్ ఎస్టేట్ లే అవుట్ లు,రొడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాంలకు, మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు,రాళ్ళు, రప్పలు,గుట్టలతో ఉండి సాగుకు అనువుగా లేని భూములు వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించనున్నట్లు తెలిపారుకొత్త రేషన్ కార్డులుకుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవోలు పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, సంబంధిత టీమ్ లు క్షేత్ర పరిశీలన చేస్తారని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఉపాధి హామీ కింద 2023.24 సం.లో 20 దినాలు పని చేసిన జాబ్ కార్డ్ కలిగిన భూమి లేని కూలీల జాబితా అంద చేయడం జరుగుతుందని అన్నారుఇందిరమ్మ ఇండ్లప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని, ఆర్ సి సి, ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్డు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన ప్రజాపాలన దరఖాస్తులలో సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించబడతాయనిఅన్నారు.ఈ నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితా క్షేత్ర పరిశీలన పూర్తి తర్వాత ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో ప్రదర్శించి, చదివి ఆమోదం పొందనున్నట్లు తెలిపారులబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షునిగా చిప్పలపల్లి ఉపేందర్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నీర్నెముల గ్రామ నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి ఉపేందర్ మాదిగ ఎన్నికైనట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిప్పలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ..... నామీద నమ్మకంతో నన్ను గ్రామ అధ్యక్షులుగా ఎంపిక చేసినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఉమ్రా అంటే పవిత్ర కాబాను సందర్శించడం

### హుజూర్ నగర్ ముఫ్తి మహమ్మద్ గౌసుద్దీన్

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సంవత్సరకాలంలో ఏ సమయం లోనైనా ముస్లీంలు చేసే మక్కా తీర్థయాత్రను ఉమ్రా అంటారని హుజూర్ నగర్ ముఫ్తి మహమ్మద్ గౌసుద్దీన్ అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని మస్జీద్ - ఎ - ఉస్మానియాలో మంగళవారం ఉమ్రాకు బయలుదేరుతున్న సుమారు 25 మంది యాత్రికుల బృందానికి ముఫ్తి మహమ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ఉమ్రా ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు ఈ సందర్భంగా ముఫ్తి గౌసుద్దీన్ మాట్లాడుతూ అరబ్బీ భాషలో ఉమ్రా అనగా పవిత్ర కాబాను సందర్శించడమని ఉమ్రా అంటే 15 రోజుల ఇస్లామిక్ తీర్థయాత్ర అని తెలిపారు. ఈ 15 రోజులలో మక్కా మరియు మదీనాలలో ఉన్న పవిత్ర మస్జీద్ లను సందర్శించుకుని ఉమ్రాయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగిరావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఉమ్రా యాత్రకు బయలు దేరుతున్న ఇస్లామిక్ యాత్రికులను పూలమాలలతో సత్కరించారు. పవిత్ర దైవ గృహం కాబా వద్ద రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం దువా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లింలు,మత పెద్దలు పాల్గొన్నారు



## గౌడ బిడ్డకు ఆర్థిక సాయం అందించిన జాగృత్ ఫౌండేషన్

### -సాయాన్ని అందించిన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ అమరగాని వెంకన్న గౌడ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన గౌడ బిడ్డ మంద తిరుపతిరావు వెన్నముకకు గాయామై





మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ చైర్మన్ జాగృతి హాస్పటల్స్ అధినేత ప్రముఖ వైద్యులు కేసగాని రాజశేఖర్ గౌడ్ తిరుపతిరావును పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు.తిరుపతిరావు కుటుంబ సభ్యులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి చెక్కును అందజేసి వారి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ మాట్లాడుతూ గీత కార్మికులకు అండగా నిలించేందుకు జాగృతి ఫౌండేషన్ను స్థాపించనట్లు తెలిపారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జాగృతి ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. రానున్న రోజుల్లో జాగృతి ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న, తోడేటి దుర్గాప్రసాద్ కుక్కల నాగేశ్వరరావు బెల్లకొండ శరత్ సంపెట వాసు సిపిఐ నాయకులు బుర్రి నాగేశ్వరరావు మరీదు నాగేశ్వరరావు పోతగాని పుల్లారావు ఉపేందర్ మందా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగుల సంబరాలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి ..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువత పతంగులు ఎగురవేసి వేడుక గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల రవికుమార్ గౌడ్, కుడు కుంట్ల రాంబాబు, సురేష్ యాదవ్, శ్రీ కాంత్ రాయి కోటి,కొండా అశోక్ గౌడ్, బాలు కిరణ్, రాజిరెడ్డి, సత్య రాజ్,మహిపాల్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత మారకద్రవ్యాలకు బానిస కాకుండా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మాజీ సర్పంచ్ దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం

### సురేపల్లి సాయమ్మ-మల్లయ్య

### జ్ఞాపకార్థం బహుమతులు

### గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం కోసం

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కృషి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్







**అక్షిత ప్రతినిధి :**

మట్టిలో మాణిక్యాలాంటి క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడా పోటీలు తోడ్పడతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ అన్నారు. మునిపంపుల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రికెట్,వాలీబాల్, ముగ్గులు, సంస్కృతిక క్రీడోత్సవాల ముగింపు సందర్బంగా బహుమతి ప్రధానోత్సవ బహిరంగ సభకు హాజరు కావడం జరిగింది. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నోముల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాట్లాడుతూ యువత శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వకుండా గంజాయి, మారకద్రవ్యాలకు బానిసలుగా మారి మానసికంగా వెనకడుగు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం కల్పించడం లేదని ప్రభుత్వ పాఠశాలలో కనీసం పీఈటీలను కేటాయించడం లేదని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడలపై పట్టు సాధించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్తున్న సమాజాన్ని,మార్పులను గమనించి గ్రామాల అభివృద్ధి కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలు, ఆడపిల్లలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,ఐద్వా,ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామంలో సుమారుగా 500 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. మునిపంపుల మాజీ సర్పంచ్ దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం దేవిరెడ్డి సావిత్రమ్మ సహకారంతో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోస్తాహక బహుమతులు అందించడం జరిగింది. క్రికెట్ ప్రథమ బహుమతి భగత్ సింగ్ యూత్ గెలుపొందగా 5016/- రూ.వాలీబాల్ ప్రథమ బహుమతి వీరన్న యువసేన గెలుపొందగా 5016/- రూపాయలు నగదు ప్రోత్సాహక అందించడం జరిగింది. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక సాహిత్య క్రీడా పోటీలు నిర్వహించగా సూరేపల్లి సాయమ్మ-మల్లయ్య జ్ఞాపకార్థం ముత్యాల సాయిలు రాములమ్మ (నీర్నెముల ) వారి సహకారంతో బహుమతులు అందించడం.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నవతెలంగాణ జిల్లా స్టాపర్ మేకల వరుణమ్మ,ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మేకల కృష్ణయ్య,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గంటెపాక ముత్యాలు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, మాజీ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, బూడిద బిక్షం, జోగుల శ్రీనివాస్,ఉంద్రాతి నరసింహ, జంపాలఉమాపతి, పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామి,జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత,ఎడ్ల ధనమ్మ,మేడి బాషయ్య,జోగుల సాయికుమార్,బత్తిని సందీప్,పోగుల ఉపేందర్, తుర్కపల్లి నరేష్, సిద్ధగొని సాయివర్ధన్,కానుకుంట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీత కార్మిక మండల నూతన కమిటీ





**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం శాలిగౌరారం మండల నూతన కమిటీ ని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా తుడిమిడి గ్రామానికి చెందిన బిక్కి రాజశేఖర్, ఉపాధ్యక్షులు గా నారగోని నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బండారు యాదగిరి, కార్యదర్శిగా బండారు ధనుంజయ్య,గౌరవ అధ్యక్షులు గా గడ్డం వీరయ్య లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కామ్రేడ్ పనికర లింగయ్య మరణం వామ పక్ష ఉద్యమాలకు తీరని లోటు

### ఎంసీపిఐయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నకిరేకల్ మాజీ సమితి ప్రసిడెంట్, ఎంసీపిఐయూ జిల్లా నాయకులు, కామ్రేడ్ పనికర లింగయ్య జీవితాన్ని భవితరాల వారు ఆదర్శ%శీ%గా తీసుకోవాలని ఎంసీపిఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు.కామ్రేడ్ పనికర లింగయ్య రెండవ వర్ధంతి సందర్బంగా గురజాల లో అయన విగ్రహాన్ని, 40 పీట్ల స్మారక స్థూపాన్ని రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. అనంతరం స్మారక బహిరంగ సభ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగింది.ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ గురజాల గ్రామంలో జన్మించిన పనికర లింగయ్య చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై ఎర్రజెండ చేతబట్టి కామ్రేడ్ మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్, కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, కామ్రేడ్ కృష్ణమూర్తి దళములో కొరియర్ గా పనిచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి సహకారంతో నకిరేకల్ సమితి అధ్యక్షులుగా ఎన్నికై దొరలకు భూస్వాములకు దోపిడీదారులకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి సీలింగ్, పోరంబోకు పంచరాయి భూములను పేద ప్రజలకు పంచి ప్రజల తరపున నిలబడిన ప్రజానాయకుడు లింగయ్య అని వెంకన్న కొనియాడారు.ఆయన మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలుగురి రమేష్ ఇంద్రకంటి లక్ష్మక్క, సోమగాని వెంకన్న, నర్షయ్య,పనికర కృష్ణ-విజయనిర్మల దంపతులు, రాజు,మాజీ ఎంపీటీసీ కోక యాదయ్య, కాంగ్రెస్ నాయకులు గూని వెంకటయ్య, చెరుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జాతీయ సైనిక దినోత్సవం

**అక్షిత ప్రతినిధి ఆర్మూర్:**

ఆర్మూర్,మండలం గోవింద్ పెట్ రాక్ చర్చ్ లో జాతీయ సైనిక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చింది అయినను సైనిక అధికారాలు బదిలీ కాలేదు బ్రిటిష్ కమాండర్ ఇన్చార్జ్ మార్షల్ నుండి కురియన్ కు భారత సైనిక బాధ్యతలు జనవరి 15 1949న బదిలీ చేయడం జరిగింది నాటనుండి ప్రతి సంవత్సరం ఆ దినాన్ని భారత సైనిక దినోత్సవం గా జరుపుకుంటారు కావున ఈ సందర్భంగా స్థానిక చర్చ్ పాస్టర్ దార్ల అశోక్ దేవచిత్తం,భారతదేశ సైనికుల సేవను కొనియాడారు. క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుపాస్టర్ పాల్ జాషువా,దేశ పౌరులు దేశ సేవలో సైనికుల వలె ఉండాలని సూచించారు.ఆర్మూర్ మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ప్రకాష్ ,సైనికుల క్షేమం కొరకై వారి కుటుంబముల క్షేమము కొరకై ప్రత్యేక ప్రార్ధనలుచేశారు.కార్యక్రమంలో రెవరెండ్ నోవా పాస్టర్ డేవిడ్,పాస్టర్ వినయ సాగర్, పాస్టర్ దినకర్ పాస్టర్ జీవరత్నం,స్థానిక పిఎసిఎస్ డైరెక్టర్ దార్ల గంగారం చర్చ్ నిర్వాహకులు అనంతరావు, గంగాధర్,లెక్చరర్స్ ప్రనూష, నేహా, పాలు పొంది జాతీయ గీతాలాపన చేశారు.చర్చ్ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ నూతన భవనం ప్రారంభం

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :




కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దేవాలయంగా భావించే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పెద్దలు కొప్పుల రాజు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్నేని వెంకటేశ్వరరావు పిసిసి స్పోర్ట్స్ పర్సన్ గౌడ్, రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా చీఫ్ అడ్వైజర్ కొమ్ముల బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ గౌతమ్ తెలంగాణ నుండి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజరు...

## సస్పెండ్ చేసిన కలెక్టర్

## గుర్రంపోడు వైద్య సిబ్బందిపై మండిపాటు

నల్గొండ, అక్షిత ప్రతినిధి :





అనధికారికంగా విధులకు గైర్హాజరైనందుకుగాను నల్గొండ జిల్లా, గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తొలగించింది.

ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం , రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు .ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం శోచనీయమని కలెక్టర్ అన్నారు. కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు. కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మలను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగు తుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆడపడుచులకు ముగ్గుల పోటీలు

కొమురవెల్లిమండలకార్యదర్శిపంజాల మల్లేశం గౌడ్,

కొమురవెల్లి అక్షిత న్యూస్:

కిష్టంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకుంటూ గ్రామ ఆడపడుచులను.ప్రోత్సహించి వారికి ముగ్గుల పోటీలు పంజాల మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి ఆకుల సంగీత ద్వితీయ బహుమతి లింగంపల్లి లత తృతీయ బహుమతి కోడిశలవెన్నెల నాలుగో బహుమతి పొందిన బొంగు సంయుక్త, బొంగు హారిక, రీతిక హనిషిత లకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వివాహం సందర్భంగా ఖర్చులకు తన వంతు సాయం

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

విద్యానగర్ 45 వ వార్డులో నివాసం ఉంటున్న పేద ముస్లిం కుటుంబం ఫయినుద్దీన్ రేష్మల కుమార్తె వివాహం ఖర్చులకు వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ వారి యొక్క కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ పేదింటి ముస్లిం కుటుంబంలో వివాహం సందర్భంగా జరిపే ఖర్చులకు తన వంతు సాయం చేస్తున్నట్టుగా చెప్పారు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పేదింటి ముస్లిం కుటుంబాలలో ఆడ కూతురు వివాహం జరిపితే షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి అనేక కుటుంబాలకు అందించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు

# సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించాలి.

## సాగు చేయు భూములకే రైతు భరోసా.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :

సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పర్యాటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్ర స్థాయి పర్యటనల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములనుగుర్తించాలన్నారు.సాగు చేయని భూములలో రాళ్లు, గుట్టలు ను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణం లోని లే అవుట్ లు, నాలాగామార్చినభూములను,ఇండస్ట్రీ లకి సంబందించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకం కు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. తదుపరి సాగు చేసేప్రతిఎకరానికిసంవత్సరానికి 12,000 రూపాయలను రైతు భరోసా పథకం క్రింద ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు .ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ సుక్మిద్దీన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోయినోళ్ళకు ఉద్యోగాలు

## సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఇళ్లు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 133 మందికి తొలి విడతగా ఉద్యోగాలు రానున్నాయని, 17 ఉద్యోగాలకు కుటుంబ సభ్యుల నుండి అర్హత ఉన్న వారి పేర్లు రావాల్సి ఉందని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన 525 కుటుంబాలలో 400 మంది స్పష్టమైన పత్రాలు సమర్పించారని వారికి అర్హతను బట్టి ఉద్యోగాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా భూమి ఉన్న ధృవీకరణ పత్రాలు ఖచ్చితంగా అందజేస్తే ఉద్యోగాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగాల విషయంలో కుటుంబాలు సమన్వయంతో పేర్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో డిఏఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు ఉన్నారు.

